Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 191 శనివారం 01-06-2024 పేజీలు : 5

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి బాసటగా నిలిచిన తెలంగాణ కళారూపాలు

**తొలి అక్షరం/జూన్1:**తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ జానపద కళా సాహిత్యం ఆటపాటలు స్వరాష్ట్ర ఆకాంక్షల మేరకు నిలువుటద్దంగా మారి తెలంగాణలో ప్రతి వారి మదిలో నిలిచి ఉద్యమకారులను చైతన్య పరచి ఉద్యమం బాటలో తెలంగాణ పాటల సాహిత్యం చిరస్థాయిగా నిలిచిపోయింది.పాట బ్రతుకు బాటలో జీవన విధానాన్ని విశ్లేషిస్తుంది.కవికలం సామాజిక స్పృహను వెలుగెత్తి చూపుతుంది.ఒక గళం కొన్ని కోట్ల మంది మదిలో పాడుతూ ఆడుతూనే ఉంటుంది.ప్రతి వారి ఆలోచనలను సమస్య సాధన వైపు మరలిస్తుంది. సామాజిక బాధ్యతను గుర్తుచేస్తుంది.ఇదే క్రమంలో ఉద్యమాల స్ఫూర్తిగా ఉవ్వెత్తున భాసటగా నిలుస్తుంది. నిరక్షరాస్యులను సైతం పోరాటపటమలో పాల్గొనేటట్లు చేస్తుంది.అందుకే పాట తెలంగాణ ఉద్యమాల భాటకు స్ఫూర్తి దాయకం అయినది.

- ఉద్యమానికి బాసటగా నిలిచిన ధూం ధాం ఆటపాట
- ప్రతి ఒక్కరిలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన కళాకారులు
- స్వరాష్ట్ర సాధనలో కీలక పాత్ర జానపద సాహిత్యందే





### ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ సాహిత్యం:

తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు కళా సాహిత్యం ఆటపాటలు ఉద్యమంలో ప్రతీకలుగా నిలిచాయి. ఉద్యమంలో ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలిచాయి. తెలంగాణ జానపద కళా సాహిత్యం ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయి.తెలంగాణ కళారూపాలు నిరక్షరాశుల్లో కూడా ఉద్యమ పటిమను పెంపొందించాయి.తెలంగాణ ఉద్యమ ఆటపాటలు గర్జనలా కొనసాగాయి.వర్గ విభేదాలు లేకుండా తెలంగాణ అస్థిత్వం చాటుకునేందుకు తెలంగాణ యాస భాషతో సాహితీ కళారూపాలు తెలంగాణ ప్రాంత ప్రజలందరినీ ఒక తాటి పైకి తెచ్చాయి అనడంలో సంశయం లేదు.

### ఉద్యమానికి ఉగ్రూతలూగించిన ధూమ్ దాం:

తెలంగాణ ఉద్యమంలో లో భాగంగా ధూమ్ దాం కార్యక్రమాలతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తిన ఎగిసింది.ప్రజా గాయకులు కవులు రచయితలు తెలంగాణ భాష యాస సాహిత్యం పండుగ సాంప్రదాయాలతో ఉద్యమహెూరు ప్రపంచ స్థాయిలో తారాస్థాయికి చేరుకుంది.ఐక్యమై అన్ని రంగాల్లోని కళాబృందాలు ఒకే వేదికగా తమ కళారూపాల్లో తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్ష అవసరాన్ని తెలియ చేస్తూ మామూలు జనాలను సైతం ఉద్యమంలో పాత్రధారులుగా చేయడంలో సఫలీకృతులైనారు. సామాన్యుని సైతం ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్పించుకునే విధంగా చేయడంలో తెలంగాణ కళాకారుల ఆటపాటలు ఉద్యమానికి ఊపిరినందించాయి.తెలంగాణ జానపద కళారూపాలైన చిందుయక్షగానం చిరుతలు కోలాటం గొల్ల సుద్దులు బతుకమ్మ పాటలు తదితర స్థానిక సాంప్రదాయ ఆటపాటలతో స్థానిక తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని అందరిలో అణువనువున నింపాయి పై స్థాయి నుండి సాదారణ కింది స్థాయి వర్గాల వారు కూడా కళారూపాలను పూర్తిస్థాయిలో ఆదరించారు.ఈ కాలంలో సినిమా పాటలు కంటే ఉద్యమ పాటలు ఎంతో ప్రాచుర్యం పొందాయి.ప్రజా గాయకులు పాడిన పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా ఊరు తెలంగాణమా పాట లాంటివి ప్రజలను ఉగ్రూతలుగించాయి.తెలంగాణ సంస్కృతి సాహిత్యం ప్రతి ఒక్కరి గుండెల్లో చప్పుడు అయింది.పాటకు చిందులేస్తూ ప్రజలు ఉద్యమ స్థాయిని చాటిచెప్పారు. ఎలమంద పాట సైతం ఉద్యమ పంథా చిన్నపిల్లల్లో సైతం నింపేలా చేసింది.మహిళా కళాకారుల పాడిన పాటలు సైతం తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని కనురెప్ప వాల్చకుండా వినేలా చేశాయి. తెలంగాణ మహిళలులను కూడ ఉద్యమంలో ముందుండేలా చేశాయి.ఒకరేమిటి తెలంగాణ ప్రాంతానికి చెందిన అనేక మంది కళాకారులు సాహితీవేత్తలు కథకులు మలిదశ తెలంగాణ ఉద్యమానికి విశేష కృషి చేయడం ద్వారా పూర్తిగా రాజకీయ విశ్లేషకులు సామాజికవేత్తలను ప్రభుత్వ అధినేతలను తెలంగాణ ఆస్తిత్వం గురించి ఆలోచనలో పడేశాయి తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను పునరుద్ధరించాయి.

### హెూరెత్తిన తెలంగాణ ఉద్యమం..చిరకాల స్వప్నం ఆవిష్కృతం:

అహింసా దోరిణిలో సాగిన తెలంగాణ మలి దశ ఉద్యమం అత్యున్నత స్థాయిలో వెలుగొందడానికి తెలంగాణ జానపద కళారూపాలు యావత్ తెలంగాణ ప్రజానీకంలో స్వరాష్ట్ర ఆకాంక్షను బలోపేతం చేశాయి క్రమంలో తెలంగాణ యాస భాషకు పునర్జీవన కాలంగా చెప్పవచ్చు యాస భాషలతో తెలంగాణ కళాసాహిత్యం సంస్కృతి సాంప్రదాయాలు యావత్ ప్రపంచాన్ని ఆకర్షింప చేసింది.అనేక దేశాల్లోని తెలంగాణ ప్రజల్లో ఉద్యమ ప్రభావాన్ని చూపించడంలో తెలంగాణ కళా సాహిత్యం పోషించింది.తెలంగాణ ఉద్యమం చివరి వరకు వివిధ రకాలైన కళారూపాలు అనేక ధూంధాం కార్యక్రమాల్లో ఆంధ్ర వలస పాలకుల వల్ల తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాలను పూస గుసగుచ్చినట్లు వివరించేవారు.తొలి దశ తెలంగాణ ఉద్యమంలో విశ్వవిద్యాలయాలకు వేదికలైన మలిదశ ఉద్యమం తెలంగాణ కళారూపాలతో విద్యాలయాలతో పాటు కుల మత వర్గా విభేదాలు లేకుండా తెలంగాణ ఉద్యమానికి తిరుగులేని మద్దతు అందరిలో తీసుకురాగలిగింది.బహుభాషా సంస్కృతి సాంప్రదాయాలకు ఆలవాలమైన తెలంగాణ ప్రాంతంలో రాజకీయాలకతీతంగా ఉద్యమం సంపూర్ణ మద్దతును సాధించింది కళారూపాలు అన్ని వర్గాల వారిని కలుపుకుపోతూ ఒకే బాటగా ఒకే మాటగా కొనసాగేలా చేసింది.ఆంధ్ర వలస పాలకులు తెలంగాణపై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన వైఖరిని తెలియజేస్తూ స్వరాష్ట్ర సాధన కొరకు సహజ వనరుల సంరక్షణ భాష సంస్కృతి సాంప్రదాయాలను తెలంగాణ ఆస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ఆయా రూపాలతో తమదైన పాత్రను తెలంగాణ ప్రజలు సమ్మిళితం చేసి ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించడంతో హెూరెత్తిన మలిదశ ఉద్యమం భౌగోళికంగా రాజకీయంగా ప్రజాస్వామ్య వ్యవస్థతో కూడిన విలువలతో భారత దేశంలో ఇరవై తొమ్మిదో రాష్ట్రంగా రెండు జూన్ రెండు వేల పద్నాలుగో సంవత్సరంలో తెలంగాణ ప్రజలు కలలు కన్నా తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్ష చిరకాల స్వప్నంగా ఆవిష్కృతమైనది.

✍ దాడిశెట్టి శ్యామ్ కుమార్

# సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమాప్తం
# బెంగాల్ మినహా అంతటా ప్రశాంతం

- ఎండలతో పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు దూరం - వడ గాల్పులకు 19 మంది ఎన్నికల సిబ్బంది మృతి
- మొత్తం 57 లోక్ సభ స్థానాలకు పోలింగ్ - నేటితో ఏడు దశల ఎన్నికల ప్రక్రియకు తెర
- పశ్చిమ బెంగాల్‌లో బాంబుల మోత - నీటి కుంటలో పడేసిన ఈవీఎంలు
- ఈ దశ ఎన్నికల బరిలో మోదీ, కంగనా - ఓటు హక్కు వినియోగించుకున్న పంజాబ్, యూపీ ముఖ్యమంత్రులు











**ఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల చివరి దశ పోలింగ్ శనివారంతో ముగిసింది. పశ్చిమ బెంగాల్లో మినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. సుదీర్ఘంగా సాగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో చివరిదైన ఏడో దశలో కేంద్ర పాలిత ప్రాంతం చండీగఢ్‌తో పాటు బీహార్, హిమాచల్‌ప్రదేశ్, జారండ్, ఒడిశా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లోని 57 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. యూపీలో13, బీహార్‌లోని 8, పశ్చిమ బెంగాల్‌లో 9, జారండ్ 3, పంజాబ్ 13, హిమాచల్ ప్రదేశ్ 4, ఒడిశా 6 లోక్ సభ స్థానాలే, 42 అసెంబ్లీ సీట్లతో పాటు అటు కేంద్ర పాలిత ప్రాంతం చండీగఢ్‌కు ఈ విడతతోనే ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యింది.ఈ దశలో 904 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా.. మొత్తం 10.06 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరిలో 5.24 కోట్ల మంది పురుషులు, 4.82 కోట్ల మంది మహిళలు, 3,574 మంది థర్డ్ జెండర్ ఓటర్లున్నారు. మొత్తం 1.09 లక్షల పోలింగ్ కేంద్రాలను కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. పంజాబ్ నుంచి అత్యధికంగా 328 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా..ఆ తర్వాత యూపీలో 144 మంది , బిహార్‌లో 134 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.చివరి విడత ఎన్నికల బరిలో

మిగతా 2లో

# సోనియా గాంధీ తెలంగాణ పర్యటన రద్దు

- రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సోనియా దూరం
- అనారోగ్య కారణాలతో టూర్ రద్దు చేసుకున్న యూపీఏ చైర్ పర్సన్



**న్యూఢిల్లీ:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు కాంగ్రెస్ మాజీ చీఫ్, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ హాజరు కావడంలేదు. అనారోగ్య కారణాలతో తెలంగాణ టూర్ ను సోనియా గాంధీ రద్దు చేసుకున్నారు. ఈ వేడుకలకు ప్రత్యేక అతిథిగా హాజరు కావాలంటూ తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి సోనియా గాంధీని ఆహ్వానించారు. సిఎం రేవంత్ రెడ్డి ఆహ్వానాన్ని మన్నించిన సోనియా గాంధీ వేడుకలకు హాజరవుతానని మాటిచ్చారు. షెడ్యూల్ ప్రకారం ఆదివారం ఉదయం సోనియా గాంధీ హైదరాబాద్ చేరుకోవాల్సి ఉంది.అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న సోనియా ఈ టూర్ విషయంలో తన వ్యక్తిగత వైద్యుడి సలహా కోరారు. సోనియా ఆరోగ్యం దృష్ట్యా ఈ ప్రయాణం మానుకుంటేనే మేలని వైద్యుడు సలహా ఇవ్వడంతో తెలంగాణ టూర్ ను ఆమె రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. అనారోగ్య కారణాలతో రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియా హాజరు కావడంలేదని ఏఐసిసి ఓ ప్రకటనలో తెలిపింది.

# కన్యాకుమారిలో ముగిసిన మోడీ సుదీర్ఘ ధ్యానం



**తమిళనాడు :** తమిళనాడులోని కన్యాకుమారిలో స్వామి వివేకానంద శిలాస్మారకం వద్ద ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చేపట్టిన సుదీర్ఘధ్యానం ముగిసింది. గురువారం సాయంత్రం ప్రారంభమైన ధ్యానం , 45 గంటల పాటు కొనసాగింది. ఈ క్రమం లోనే శనివారం ఉదయం సూర్యుడికి అర్ఘ్యం వదిలారు. ధ్యానం ముగిసిన అనంతరం ప్రముఖ తమిళ కవి , తత్వవేత్త తిరువళ్లువర్ విగ్రహానికి మోడీ పూలమాల వేసి నివాళు లర్పించారు. వివేకానంద శిలాస్మారకం పక్కనే చిన్న దీవిపై ఏర్పాటు చేసిన 133 అడుగుల ఎత్తయిన ఈ భారీ విగ్రహం వద్దకు ఆయన పడవలో చేరుకున్నారు.అనంతరం కన్యాకుమారి తీరానికి తిరిగి వచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార గడువు ముగిసిన వెంటనే పంజాబ్ నుంచి వెనుదిరిగిన మోడీ తమిళనాడు లోని భగవతి అమ్మన్ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం శిలా స్మారకాన్ని చేరుకుని, ధ్యాన ప్రక్రియను ప్రారంభించారు. 131 ఏళ్ల క్రితం స్వామి వివేకానంద కూడా ఇక్కడ ధ్యానం చేశారు. 2019లో ఎన్నికల సమయంలో మోడీ కేదార్‌నాథ్ వద్ద గుహలో ధ్యానం చేసిన విషయం తెలిసిందే.

# సిద్ధు, డికెఎస్‌లకు బెయిల్



**కర్నాటక:** బిజెపి ప్రధాన కార్యదర్శి కేశవ్ ప్రసాద్ దాఖలు చేసిన పరువునష్టం కేసు సందర్భంగా ప్రత్యేక ఎంపి/ ఎంఎల్‌ఎ కోర్టు శనివారం కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌లకు బెయిల్ మంజూరు చేసింది. అప్పటి బిజెపి ప్రభుత్వం 40 శాతం కమిషన్ వసూలు చేస్తున్నదనే ఆరోపణతో పూర్తి పేజి అడ్వర్టైజ్‌మెంట్ల ప్రచురణ ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రచారం సాగించిందని పిటిషన్ ఆరోపించింది. ఆ బిజెపి ప్రభుత్వాన్ని '40 శాతం ప్రభుత్వం'గా కాంగ్రెస్ ప్రభుత్వం వాటిలో అభివర్ణించింది. అప్పటి బిజెపి ప్రభుత్వం వివిధ ఉద్యోగాకు నిర్ధారించినట్లుగా పేర్కొంటున్న రేట్ కార్డ్‌ను ప్రదర్శిస్తూ పోస్టర్లను,అడ్వర్టైజ్‌మెంట్లను కూడా కాంగ్రెస్ సృష్టించింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విలేకరులతో మాట్లాడుతూ, ఒక ప్రైవేట్ ఫిర్యాదు సందర్భంగా తాను స్వయంగా కోర్టుకు హాజరైనట్లు వెల్లడించారు. 'ఈ కేసు స్వభావం రీత్యా సివిల్‌ది.చట్ట పరిరక్షకునిగా, చట్టాన్ని పాటించే పౌరునిగా న్యాయమూర్తి ముందు స్వయంగా హాజరు కావడం ద్వారా బెయిల్ సంపాదించాను. కెపిసిసి అధ్యక్షుడు శివకుమార్, రాహుల్ గాంధీపై కూడా కేసు దాఖలైంది. రాహుల్ గాంధీ కూడా కోర్టులో హాజరవుతారు' అని సిద్ధరామయ్య తెలిపారు.

# గవర్నర్‌ను కలిసిన సిఎం, డిప్యూటీ సిఎం



**హైదరాబాద్:** జూన్ 2న రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపనున్నారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్‌లో శనివారం ఉదయం గవర్నర్ సిపి రాధాకృష్ణన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలిశారు. రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో ఆదివారం ఉదయం జాతీయ జెండా ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. ఈ వేడుకులకు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ హాజరుకానున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రేపు సాయంతరం ట్యాంక్‌బండ్‌పై తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా జరుపుతారు. వివిధ జిల్లాలకు చెందిన కళాబృందాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు.

# కౌంటింగ్ కేంద్రాలలోకి నో సెల్ ఫోన్స్

## రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్




హైదరాబాద్: నేటితో లోక్‌సభ ఎన్నికలు ముగియనున్నాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో ఏజెంట్లు గాని, సిబ్బంది గాని సెల్‌ఫోన్లు వినియోగించేందుకు పర్మిషన్ లేదని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం కార్యాలయంలో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, అలాగే ఎలాంటి ఎలక్ట్రిక్ పరికరాలు కూడా తీసుకెళ్లకూడదని సూచించారు. స్ట్రాంగ్ రూం నుంచి లెక్కింపు కేంద్రం వరకు పటిష్ఠమైన భద్రత ఉంటుదని తెలిపారు. కౌటింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని చెప్పారు.

ఇక పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కోసం 276 టెబుళ్లు ఉంటాయని తెలిపారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్లు అలగే 8.30 గంటలకు ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. మూడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అత్యధికంగా 24 రౌండ్లలో.. అత్యల్పంగా 13 రౌండ్లలో లెక్కింపు ఉంటుందని తెలిపారు. 2400 మందికి పైగా మైక్రో అబ్జర్వర్లు కౌంటింగ్ కేంద్రాల్లో ఉంటారన్నారు. మొత్తంగా ఓట్ల లెక్కింపులో దాదాపు 10 వేల మంది సిబ్బంది పాల్గొంటారని చెప్పారు.

# పోటిలో ఉన్న ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు వస్తే..?




ఢిల్లీ: ఎన్నికల ప్రక్రియ నియమ నిబంధనల ప్రకారమే జరుగుతోంది. అందులో సందేహమే లేదు. ఐతే కొన్నిసార్లు కౌంటింగ్‌లో చిత్ర విచిత్రాలు జరుగుతుంటాయి. జరిగాయి. ఐదారు ఓట్ల స్వల్ప మెజార్టీతో గట్టెక్కిన్నవాళ్లూ ఉన్నారు. మరి బరిలో వున్న ఇద్దరు

%ఓటు ..ప్రతీ ఒక్కరి హక్కు. ఫలితాల్లో ప్రతీ ఓటు కీలకమే. కొన్ని సార్లు ఒక్క ఓటు ఒకే ఒక్క ఓటు ఫలితాలను తారు మారు చేసిన సందర్భాలు వున్నాయి. గతంలో బ్యాలెట్ పేపర్ సిస్టమ్‌లో చెల్లిన ఓట్లు చెల్లని ఓట్లు అనే లెక్క ఉండేది. కానీ ఈవీఎంలు వచ్చాక అలాంటి లొల్లి లేదు. వేసిన ఓటు అనుకున్న గుర్తుకే పడిందా ? లేదా ? చెక్ చెస్కోవడానికి వీవీ ప్యాట్లున్నాయి. ఫలితాల ప్రకటనలో వీవీ ప్యాట్లే ఇవే కీలకం .

ఈవీఎంల కౌంటింగ్ పూర్తవ్వగానే రిజల్ట్స్‌ను ప్రకటించారు. వీవీ ప్యాట్లను కూడా లెక్కిస్తారు. ఆ లెక్క ఈవీఎం కౌంటింగ్ కు సరిపోయిందా లేదా చెక్ చేస్తారు. ఇన్ జనరల్‌గా ఎవరికి ఎక్కువ ఓట్లు వచ్చాయో వాళ్లే గెలిచినట్టుగా ప్రకటిస్తారు. మరి ఇద్దరు అభ్యర్థులకు ఓట్లు సమానంగా పోలయితే? అలా జరిగిన సందర్భాలు గతంలో ఉన్నాయి. ఇద్దరికి సమంగా ఓట్లు వచ్చినప్పుడు ఆయా అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో మళ్లీ ఓట్లను లెక్కిస్తారు. రీ-కౌంటింగ్‌లో కూడా అదే రిజల్ట్ రిపీటయితే ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 65 ప్రకారం నిర్ణయం తీసుకోబడుతుంది. ఆ నిర్ణయమే..లాటరీ. ఇద్దరు అభ్యర్థుల పేర్లను చీటీలపై రాస్తారు. వాటిని ఓ బాక్స్‌లో వేసి బాగా కదుపుతారు. అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో రిటర్నింగ్ ఆఫీసర్ ఒక స్లిప్‌ను తీస్తారు. అందులో ఎవరి పేరు వస్తే వారినే విజేతగా ప్రకటిస్తారు. చీటిని అదనపు ఓటుగా పరిగణిస్తారన్నమాట. ఇదంతా పారదర్శకంగా జరుగుతోంది.

బరిలో ఉన్న అభ్యర్థులు , వాళ్ల అజెండా నచ్చని ఓటర్లు.. తమ ఓటు హక్కును వినియోగించుకునేలా 2013లో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అలా వచ్చిందే %చీశీఅవ ూట ్ష్త్రవ ూఎశీజవ% ..నోటా..ఆప్షన్. ఈవీఎంలో అన్నిటికన్నా చివరన ఉండే బటన్.. నోటా. అభ్యర్థులు, వారి అజెండా నచ్చని వాళ్లు నోటాకు ఓటేస్తారు. నోటాకు పడిన ఓట్లను అదనపు ఓట్లుగా పరిగణిస్తారు. ఒకవేళ బరిలో వున్న అభ్యర్థుల కంటే నోటాకు ఎక్కువ పోలైతే%ఔా%! అలాంటి సందర్భం దాదాపుగా ఉండదు.కానీ ప్రతీది సంభవమే కదా. ఒకవేళ అలాంటి సందర్భం వస్తే అప్పుడేం చేస్తారు? ఫర్ ఎగ్జాంపుల్ 100 ఓట్లలో 99 నోటాకుపడి.. ఒక అభ్యర్థికి ఒక ఓటు వస్తే.. ఆ అభ్యర్థినే విజేత.

ఓ నియోజకవర్గంలో బరిలో ఉన్న అభ్యర్థులందరీ డిపాజిట్లు గల్లంతైతే.. దానికీ ఓ మార్గం ఉంది. అలాంటి సందర్భల్లో ఎలక్షన్ రూల్ ప్రకారం ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వాళ్లే గెలిచినట్టుగా ప్రకటిస్తారు. ఇవన్నీ ఎందుకంటే%ఔా% మళ్లీ ఎలక్షన్ నిర్వహించాలంటే ఖర్చు తడిసి మోపడవుతుంది. ప్రజలకూ ఇబ్బందే. సో..ఆర్థిక భారం రాకుండా ఎన్నికల సంఘం నియమ నిబంధనల్లో ఇలాంటి ప్రొవిజన్స్ పొందుపరిచారు. ఇద్దరికీ చెరి సమానంగా ఓట్లు వచ్చిన ఘటనల్లో గతంలో కొందరు అభ్యర్థులు సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. రీకౌంటింగ్‌లో కూడా అదే ఫలితం రిపీట్ కావడంతో లక్కీ డ్రా తీశారు. అప్పటి నుంచి అదే సిస్టమ్ కంటిన్యూ అవుతోంది. ఎన్నికల ఫలితాల్లో ప్రతీది సంభవమే. అలాగే క్లిష్టం అనుకన్న ప్రతీ సమస్యకు పరిష్కారం ఉంది కూడా.

# భారత్‌కు చేరిన లక్ష కిలోల బంగారం.. ప్రత్యేక విమానాల్లో తీసుకొచ్చిన రిజర్వ్ బ్యాంక్




పసిడి పరుగులు తీస్తూ భారత్‌కు చేరుకుంది. ఒకటి కాదు రెండు కాదు. అక్షరాలా లక్ష కిలోల బంగారం.. భారత గడ్డపై దిగింది. ఏక్‌దమ్మున వంద టన్నుల బంగారాన్ని లండన్ నుంచి ఇండియాకు తీసుకొచ్చింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. భారత్‌లో మళ్లీ స్వర్ణ యుగం మొదలైంది. ఇప్పుడు స్వర్ణ భారత్....24 కేరట్స్ బంగారంలా మెరిసిపోతోంది. కొత్త బంగారు లోకంగా మారిన భారత్.. సరికొత్త స్వర్ణ చరిత్రకు శ్రీకారం చుట్టింది.%పసిడి పరుగులు తీస్తూ భారత్‌కు చేరుకుంది. ఒకటి కాదు రెండు కాదు. అక్షరాలా లక్ష కిలోల బంగారం.. భారత గడ్డపై దిగింది. ఏక్‌దమ్మున వంద టన్నుల బంగారాన్ని లండన్ నుంచి ఇండియాకు తీసుకొచ్చింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. భారత్‌లో మళ్లీ స్వర్ణ యుగం మొదలైంది. ఇప్పుడు స్వర్ణ భారత్%ఔా%.24 కేరట్స్ బంగారంలా మెరిసిపోతోంది. కొత్త బంగారు లోకంగా మారిన భారత్%ఔా%సరికొత్త స్వర్ణ చరిత్రకు శ్రీకారం చుట్టింది.

అది 1990. అప్పటి జనతాదళ్ సర్కార్ అసమర్థ పాలనతో దేశం దివాలా అంచులకు చేరుకుంది. ఫారిన్ ఎక్స్ఛేంజ్ నిల్వలు అడుగంటాయి. దిగుమతులు చేసుకుంటే చెల్లించడానికి చేతిలో చిల్లిగవ్వ లేదు. చేసేదిలేక అప్పటి కేంద్ర ప్రభుత్వం.. ఏకంగా విదేశాల్లోని మన రాయబార కార్యాలయాలను తాకట్టు పెట్టే దుస్థితికి చేరుకుంది. అప్పటికీ పరిస్థితి మెరుగు పడకపోవడంతో 47 టన్నుల బంగారాన్ని ఢిల్లీలోని ఆర్బీఐ వాల్టుల నుంచి ఇంగ్లండ్‌కు నౌకల ద్వారా తరలించి అక్కడ తాకట్టు పెట్టారు. ఆర్థిక గండం నుంచి గట్టెక్కారు.ఆ తర్వాత భారత ప్రధానిగా పగ్గాలు చేపట్టిన అపర చాణక్యుడు పీవీ నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ కలిసి మ్యాజిక్ చేశారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశ ఆర్థిక వ్యవస్థను మళ్లీ పట్టాలెక్కించారు. ఇంగ్లండ్‌లో తాకట్టు పెట్టిన బంగారాన్ని కూడా విడిపించారు. అయితే దాన్ని దేశానికి తీసుకుని రాకుండా యూకేలోనే ఉంచేశారు. దానికి కారణాలు లేకపోలేదు. బ్రిటన్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌లో ప్రపంచంలోని చాలా దేశాలు తమ బంగారం నిల్వలు దాచుకుంటాయి. అవి సురక్షితంగా ఉండడమే కాకుండా, ఆయా దేశాలకు స్టోరేజీ ఖర్చులు, ఇబ్బందులు తప్పుతాయి. ప్రపంచంలో పసిడి నిల్వలు స్టోరేజీ చేసే బ్యాంకుల్లో ఇంగ్లండ్ బ్యాంక్‌ది రెండో స్థానం.

ఆ తర్వాత మరిన్ని టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసిన భారత్.. ఆ పసిడిని కూడా బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌లోనే స్టోరేజ్ చేసింది. ఇప్పుడు బ్రిటన్ బ్యాంకు నేల మాళిగల్లో మొత్తం 513 టన్నుల మనం బంగారం మూలుగుతోంది. ఇప్పుడు దానిలో 100 టన్నుల బంగారం.. అంటే లక్ష కిలోల గోల్డ్‌ని ప్రత్యేక విమానాల ద్వారా ఇండియాకు తీసుకొచ్చి, భారత రిజర్వ్ బ్యాంక వాల్టుల్లో భద్రపరిచారు. 1991 తర్వాత ఇంత బంగారాన్ని తరలించడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

యూకే బ్యాంక్‌లోనే భద్రంగా భారత బంగారం

ఇక 2017 నుంచి ఆర్బీఐ భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తోంది. 2009లో 200 టన్నుల బంగారాన్ని %×వీఖీ% నుంచి కొనుగోలు చేసింది. అప్పటినుంచి ఆర్బీఐ తన పసిడి పరుగులు ఆపలేదు. బంగారాన్ని ప్రతి ఏటా కొంటూనే ఉంది. మన దేశపు మొత్తం విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో బంగారం వాటా దాదాపు 8 శాతం ఉంటుంది. ఈ ఏడాది మార్చికి ఆర్బీఐ దగ్గర ఉన్న బంగారం నిల్వలు అక్షరాలా 822 టన్నులు. వీటిలో 413 టన్నుల బంగారం ఇంకా యూకే బ్యాంక్‌లోనే భద్రంగా ఉంది. ఇక 2023-24 ఆర్థిక సంవత్సరంలో 27 టన్నుల బంగారాన్ని ఆర్బీఐ కొనుగోలు చేసింది. మరోవైపు చైనా సెంట్రల్ బ్యాంక్ కూడా తెగ బంగారం కొంటోంది. అటు రష్యా సెంట్రల్ బ్యాంక్ కూడా అదే బంగారపు బాటలో పయనిస్తోంది. ఇలా చాలా దేశాలు తమ పుత్తడి నిల్వలను పెంచుకుంటున్నాయి. అమెరికన్ డాలర్ మీద ఆధారపడడాన్ని తగ్గించుకోవడానికే చాలా దేశాలు ఇలా చేస్తున్నాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇక ఇన్‌ఫ్లేషన్‌కు అడ్డుకట్ట వేయడానికి కూడా పసిడి నిల్వలు ఉపయోగపడతాయంటున్నారు నిపుణులు.

ప్రపంచంలో అత్యధికంగా అమెరికా దగ్గర 8,133.46 టన్నుల బంగారం మూలుగుతోంది. రెండో స్థానంలో ఉన్న జర్మనీలో 3,352.65 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. మూడో స్థానంలో ఉన్న ఇటలీ దగ్గర 2,451.84 టన్నుల బంగారం ఉంది. ఇక ఫ్రాన్స్ దగ్గర 2,436.88 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. ఐదో స్థానంలో ఉన్న రష్యాలో 2,332.74 బంగారం నిల్వలు ఉన్నాయి. చైనా దగ్గర 2,262.45 టన్నుల బంగారం ఉంది. స్విట్జర్లాండ్‌లో 1040 టన్నుల పుత్తడి ఉంది. జపాన్ బ్యాంక్‌లో 845.97 టన్నుల బంగారం మూలుగుతోంది. ఇక పుత్తడి నిల్వల్లో ప్రపంచంలో తొమ్మిదో స్థానంలో ఉన్న మన భారత్‌లో 822.09 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. నెదర్లాండ్స్‌లో 612.45, టర్కీలో 570.30, తైవాన్‌లో 423.63, పోర్చుగల్‌లో 382.63, పోలెండ్‌లో 359.89, ఉజ్బెకిస్తాన్‌లో 357.69, సౌదీ అరేబియాలో 323.07, కజకిస్తాన్‌లో 310.62, ఇంగ్లండ్‌లో 310.29, లెబనాన్‌లో 286.83, స్పెయిన్‌లో 281.58 టన్నుల బంగారం నిల్వల ఉన్నాయి.భారత్‌కు స్వర్ణ యుగం ప్రారంభమైందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అయితే ఇది కొనసాగాలంటే.. దేశంలో శాంతి సుస్థిరతలు ఉండాలని, కేంద్రంలో బలమైన నాయకత్వం ఉండాలని వాళ్లు సూచిస్తున్నారు.

## సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమాప్తం బెంగాల్ మినహా అంతటా ప్రశాతం

వారణాసిలో ప్రధాని మోదీపై.. కాంగ్రెస్ కీలక నేత అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. దీంతో కాశీలో పోలింగ్ పై ఆసక్తి నెలకొంది. బీజేపీకి చెందిన సినీ నటి కంగనా రనౌత్, కాంగ్రెస్ నుండి విక్రమాదిత్య సింగ్ మండి నుండి బరిలో ఉన్నారు. గోరఖ్‌పూర్ నుంచి బీజేపీ అభ్యర్థి రవికిషన్, సమాజ్‌వాదీ అభ్యర్థి కాజల్ నిషాద్ మధ్య పోటీ నెలకొంది. హమీర్‌పూర్ నుంచి బీజేపీ తరఫున అనురాగ్ ఠాకూర్, కాంగ్రెస్ తరఫున సత్యపాల్ సింగ్ బరిలో ఉన్నారు. బెంగాల్‌లోని డైమండ్ హార్బర్‌లో టీఎంసీ అభ్యర్థి అభిషేక్ బెనర్జీ, బీజేపీ అభ్యర్థి అభిజిత్ దాస్ మధ్య పోటీ నెలకొంది. బీహార్‌లోని పాటలీపుత్ర స్థానం నుంచి లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె మిసా భారతి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా గోరఖ్‌పూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓల్డ్ గోరఖ్‌పూర్ లోని గోరఖ్‌నాథ్ (బాలికలు) బూత్ నంబర్ 223లో ఓటు వేశారు. ఆర్జేడీ నేత, బీహార్ మాజీ సీఎం తేజస్వీ యాదవ్ పాట్నాలోని వెటర్నరీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌కి వీల్ చైర్‌లో వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పంజాబ్ సీఎం భగవంత్ మాన్ తన భార్య డాక్టర్ గురుప్రీత్ కౌర్‌తో కలిసి ఓటు వేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ నుంచి బీజేపీ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలో దిగిన బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఉత్తరప్రదేశ్‌లో వడదెబ్బకు 19 మంది పోలింగ్ సిబ్బంది మృతి చెందారు. శుక్రవారం అత్యధిక ఉష్ణోగ్రతలకు తాళలేక జనం విలవిలలాడిపోయారు. ఈ నేపథ్యంలో ఎన్నికల విధుల్లో నిమగ్నమైన 19మంది పోలింగ్ సిబ్బంది కన్నుమూశారు. ఈ వివరాలను ఎన్నికల అధికారులు తెలిపారు.

యూపీలోని మిర్జాపూర్ జిల్లాలో 13 మంది ఎన్నికల సిబ్బంది ఎండి వేడిమి కారణంగా తీవ్ర జ్వరం, అధిక రక్తపోటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో 23 మంది ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోన్‌భద్ర జిల్లాలో ఎన్నికల విధుల్లో ఉన్న మరో అరుగురు ఉద్యోగులు మృతి చెందారు. ఓటర్లు ఎండవేడిమికి గురికాకుండా ఉండేందుకు పలు ఏర్పాట్లు చేశారు. పోలింగ్ స్టేషన్ల వద్ద పారామెడికల్ సిబ్బందిని, ఆశా వర్కర్లను అందుబాటులో ఉంచారు.

పశ్చిమ బెంగాల్లో ఈవిఎంలు ధ్వంసం.

పోలింగ్ సరర్భంగా పశ్చిమ బెంగాల్‌లో హింస చెలరేగింది. లోక్‌సభ చివరి దశ ఎన్నికల్లో వివిధ ప్రాంతాల నుండి చెదురుమదురు హింసాత్మక ఘటనలు మళ్లీ వెలువడుతున్నాయి. ఈ క్రమంలో దక్షిణ 24 పరగణాల జిల్లా జయనగర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని కుల్తాలి ప్రాంతంలోని పోలింగ్ బూత్‌లో ఉదయం ఓటింగ్ ప్రారంభమైన తర్వాత అధికార తృణమూల్ కాంగ్రెస్ మద్దతు ఉన్న కొందరు వ్యక్తులు.. స్థానిక ప్రజలను ఓటింగ్ చేయకుండా నిలిపివేశారు. దీనికి నిరసనగా ఓటింగ్ ప్రారంభమైన 20 నిమిషాల్లోనే స్థానిక ప్రజలు ఈవీఎంలు, వీవీప్యాట్ యంత్రాలను చెరువులో పడేశారు. సమాచారం అందుకున్న పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు గ్రామానికి చేరుకున్నారు. ఈ క్రమంలో గ్రామస్తులు పోలీసుల వాహనాలపై చెట్లు కొమ్మలు విసిరి నిరసనకు దిగారు. ఘటనతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సంఘటన కుల్తాలిలోని మేరీగంజ్‌లోని బూత్ నంబర్ 40, 41లో జరిగింది.తృణమూల్‌కు మద్దతిచ్చిన అక్రమార్కులు మను ఓటు వేయకుండా అడ్డుకున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను తృణమూల్ కాంగ్రెస్ తోసిపుచ్చింది. అదే సమయంలో సెక్టార్ ఆఫీసర్ ద్వారా ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. సంఘటన తర్వాత ప్రత్యామ్నాయ ఈవీఎంలతో బూత్‌లో మళ్లీ ఓటింగ్ నిర్వహించారు.

## మేం 295 దాటుతాం

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి 295కి పైగా సీట్లు గెలుచుకుంటుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నుంచి తీసుకున్న వివరాల ఆధారంగా తాము ఈ అంకెకు చేరుకున్నామని ఆయన స్పష్టం చేశారు. తన నివాసంలో శనివారం ఇండి యా కూటమికి చెందిన అగ్రనాయకులతో సమావేశమైన అనంతరం ఖర్గే విలేకరులతో మాట్లాడుతూ రెండున్నర గంటల సమావేశమయ్యామని, ఓట్ల లెక్కింపు రోజు తీసుకోవలసిన జాగ్రత్తలు, తమ పార్టీలకు ఇవ్వాల్సిన ఆదేశాలతోసహా అనేక అంశాల గురించి చర్చించుకున్నామని తెలిపారు. ఏడు దశల లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4న జరగనున్నది. ఎగ్జిట్ పోల్స్ ద్వారా తమ సొం త అంచనాలను చెప్పేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని, అయితే తాము ప్రజలకు వాస్తవాన్ని వివరిస్తామని ఆయన చెప్పారు. ఇండియా కూటమికి 295 కి పైగా స్థానాలు లభిస్తాయని, తమ నాయకులందరితో మాట్లాడిన తర్వాత ఈ అంచనాకు వచ్చామని ఆయన తెలిపారు.

ఇది ప్రజల సర్వేనని, ఈ సమాచారాన్ని ప్రజలే తమ నాయకులకు ఇచ్చారని ఖర్గే తెలిపారు. ప్రభుత్వ సర్వేలు కూడా ఉన్నాయని, వారి మీడియా మిత్రులు అంకెలను పెంచి తమకు అనుకూలంగా చెప్పుకుంటాయని ఆయన విమర్శించారు. అందుకే వాస్తవాల గురించి ప్రజలకు తాము చెప్పదలచామని ఆయన వివరించారు. ఫామ్ 17సి గురించి కూడా తమ పార్టీల కార్యకర్తలకు ఇండియా కూటమి పార్టీలు ఆదేశాలు ఇచ్చాయని, ఎన్నిక సర్టిఫికెట్ తీసుకునేంత వరకు కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకు రావద్దని వారికి చెప్పామని ఖర్గే తెలిపారు. ఒకపక్క ఏడదవ దశ ఎన్నికల కౌంటింగ్ జరగుతుడగా కాంగ్రె స్, సమాజ్‌వాది పార్టీ, సిపిఎం, సిపిఐ, డిఎంకె, ఆప్, ఆర్‌జెడి, శివసేన(యుబిటి), ఎన్‌సిపి(శరద్ పవార్)కి చెందిన సీనియర్ నాయకులు ఖర్గే నివాసంలో శనివారం మధ్యాహ్నం సమావేశమై చర్చ లు జరిపారు. తమ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నందున తమ పార్టీ నాయకులు ఈ సమావేశానికి హాజరుకారని టిఎంసి అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇదివరకే ప్రకటించారు.వ్యక్తిగత కారణాల వల్ల పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ సమావేశంలో పాల్గొనలేదు. సమావేశానికి హాజరైన నాయకుల్లో శరద్ పవా ర్, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, అనిల్ దేశా య్, సీతారాం ఏచూరి, అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ మాన్, సంజయ్ సింగ్, రాఘవ్ ఛద్దా, చంప యి సోరెన్, కల్పనా సోరెన్, టిఆర్ బాలు, ఫరూఖ్ అబ్దుల్లా, డి రాజా, ముకేష్ సాసహాని ఉన్నారు. కాంగ్రెస్ నేతలు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కెసి వేణుగోపాల్ కూడా హాజరయ్యారు.

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.




ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.

పి.సైదులు

ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూన్1:**శ్రీరామ బంటు హనుమంతుని జయంతి మండల కేంద్రం ఇనుగుర్తి తో పాటు చిన్న నాగారం చిన్న ముప్పారం అయ్యగారిపల్లి వీరారెడ్డిపల్లి చుట్టుపక్క తండాలలో ని ఆంజనేయ స్వామి ఆలయాలలో శనివారం ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇనుగుర్తి లోని పురాతన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో దక్షిణముఖ భక్తాంజనేయ స్వామికి అర్చకులు తిరునగిరి కృష్ణమా చార్యులు ఆధ్వర్యంలో నవకళశస్పాతన,తమలపాకులు, పంచామృతాలతో అభిషేకలు,అర్చనలు తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు.వీరారెడ్డి పల్లి హనుమాన్ ఆలయంలో గత మండల రోజులుగా హనుమాన్ దీక్ష చేపట్టిన మాలదారులు వేద బ్రాహ్మణులు తిరుమలగిరి కృష్ణమాచార్యులు వేద మంత్రోచ్చారణల మధ్య ఇరుముడి ఎత్తుకోలు కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### -మండల కేంద్రంలో ఆంజనేయస్వామి ఊరేగింపు

### -తరలివచ్చిన భక్తులు





**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్1:**నర్సింహులపేట మండల కేంద్రంలో మారుతి నగర్ లో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాల లోని అభయాంజనేయ స్వామి ఆలయాలలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి అర్చకుడు కుమార చార్యులు ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వందలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించి పంచామృతరాలు తో అభిషేకం చేశారు.మండల కేంద్రంలో సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు శ్రీ ఆంజనేయస్వామి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరేష్,సిహెచ్ విక్రమ్,అల్వాల శ్రీనివాస్,అల్వాల నవీన్,కే.జగదీశ్వర్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జి.నూకల రమేష్,సామకూరి నరసయ్య,గౌని బిక్షం,గౌని ఉపేందర్,వెంక రెడ్డి,మారుతి నగర్ ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాచరికపు ఆనవాళ్ల పేరుతో కాకతీయ చిహ్నం తొలగిస్తారా

### -చార్మినార్ చిహ్నం తొలగించే దమ్ముందా?

### -బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్1:**రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వ లోగోను మార్చిన ప్రభుత్వం కొన్ని పట్టణాల పేర్లు కూడా మార్చాలని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.పట్టణాలు,జిల్లాలో పేర్లలో కూడా రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయని, వాటిని కూడా మార్చాలని అన్నారు.కాకతీయ చిహ్నాన్ని మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చార్మినార్ చిహ్నం తొలగించే దమ్ముందా?అని ప్రశ్నించారు.బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాచరికపు ఆనవాళ్లు ఉన్న కొన్ని జిల్లాల పేర్లను కూడా మార్చాలని డిమాండ్ చేశారు.ఆదిలాబాద్ ను ఏదులా పురంగా, నిజామాబాద్ ను ఇందూరుగా,జహీరాబాద్ ను పెద్దెక్కిలిగా,కరీంనగర్ ను ఎలగందలగా,సికింద్రాబాద్ ను లష్కర్ గా,మహబూబ్ నగర్ ను పాలమూరుగా, మహబూబాబాద్ ను మానుకోటగా స్థానికులు వాడుతున్నారన్నారు.వాటిని కాంగ్రెస్ సర్కారు అధికారికంగా పునరుద్దరించి తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలు వేయాలని సూచించారు. రాచరికపు గుర్తులను రాష్ట్ర చిహ్నంలోనే కాకుండా అసలు రాచరికపు ఆనవాళ్లను ప్రత్యేకించి తెలంగాణ హిందువుల రక్త మాంసాలతో,ఆడబిడ్డల మానాభిమానాలతో ఆటలాడుకుని,క్రూరంగా హింసించి,నిరంకుశ పాలన సాగించిన ముస్లిం పాలకుల గుర్తులను,ఆనవాళ్లను తెలంగాణ నుంచి లేకుండా చేయాలనేది బీజేపీ డిమాండ్ అని తెలిపారు. ముస్లిం ఓట్ల కోసం పాకులాడే రేవంత్ రెడ్డికి ముస్లిం పాలకుల గుర్తయిన చార్మినార్ ను తొలగించే దమ్ము, ధైర్యముందా అని ఆయన ప్రశ్నించారు.నిజంగా రాచరికపు గుర్తులను తొలగించాలనే చిత్తశుద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉంటే తెలంగాణ నుంచి దురాక్రమణ దారులైన ముస్లిం పాలకుల ఆనవాళ్లు లేకుండా చేయాలన్నారు.ప్రజల ఆదరణ పొందిన కాకతీయుల వంటి హిందూ పాలకుల గుర్తులను తొలగించడం సరికాదని తెలిపారు.ప్రభుత్వం రూపొందించిన కొత్త లోగోలో అమరవీరుల స్థూపం పెట్టడాన్ని స్వాగిస్తున్నామని చెప్పిన మహేశ్వర్ రెడ్డి ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో,హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ లో అమరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన యువతీ,యువకులను ఉద్యమ అమరవీరులుగా గుర్తించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు,వారి తల్లి లేదా తండ్రి లేదా భార్యకు ప్రతినెలా రూ.25 వేలు అమరవీరుల గౌరవ పెన్షన్,ఇళ్ల స్థలాలు అందజేస్తామన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోనియా గాంధీనీ ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ఏర్పాటుకు కీలకంగా వ్యవహరించిన బీజేపీ నేతలను విస్మరించడం సరికాదన్నారు.ఉద్యమ సమయంలో తెలంగాణకు సోనియా గాంధీ బలి దేవతగా మారారని ఆరోపించిన ఆనాటి టీడీపీ నేత నేటి ముఖ్యమంత్రి ఇప్పుడు బలి దేవతకు భక్తుడిగా మారాడని ఎద్దేవా చేశారు.బీజేపీ పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్మరించినా బీజేపీ నేతలు ఎంత సహకరించారో తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు.

# సకాలంలో విత్తనాలు ఎరువులు అందించాలి

### -ఏఐకేఎంఎస్ తొర్రూర్ డివిజన్ అధ్యక్షుడు లింగన్న




**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్1:**నర్సింహులపేట మండల డిప్యూటీ తహసీల్దార్ సంజయ్ రావు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో శనివారం వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా లింగన్న మాట్లాడుతూ...తొలకరి సీజన్ ప్రారంభమవుతుంది.రైతాంగం వ్యవసాయ పనులు మొదలు పెట్టడానికి సమాయత్తమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో రైతాంగానికి 2లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రకటించినప్పటికీ ఇంతవరకు అమలు చేయలేదు.వెంటనే రుణమాఫీని ప్రకటించి కొత్తగా రైతాంగానికి రుణాలు ఇవ్వాలి. తొలకరి కంటే ముందే వ్యవసాయ ప్రణాళికను సిద్ధం చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రకటన ఇంతవరకు రాలేదు.ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల బెడదతో రైతు నష్టపోతున్నాడు. విత్తనాల, ఎరువులకొరతను నివారించుటకు రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తన, ఎరువుల కంపెనీలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి,నాణ్యమైన విత్తనాలను సబ్సిడీతో రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా రైతులకు అందించాలి.అదేవిధంగా పిల్లి పెసర,జిలుగు,జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులను అందించాలి సాగుకు ముందుగానే స్వామినాథన్ సిఫారసుల ప్రకారం పంటలకు మద్దతు ధరలను ప్రకటించాలని సమగ్ర పంటల బీమాను అమలు చేసి నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిర్రా యకన్న, పిడిఎస్యు జిల్లా నాయకులు గోడిశాల మనోజ్,మండల నాయకులు జక్కుల యాకసాయిలు,బాణోత్ సర్వన్, ఊదర కొమురయ్య,పరమేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలి

### -గ్రామ పంచాయతీలకు అప్పగించే విధానాన్ని రద్దు చేయాలి

### -ఎంపీడీఓ కు వినతిపత్రం అందజేత

### -స్కావెంజర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఇసంపల్లి సైదులు



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్1:**ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను వెంటనే నియమించి వారి సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎంపిడిఓ బాలరాజుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఇసంపల్లి సైదులు మీడియాతో మాట్లాడుతూ..లక్షలు ఖర్చుపెట్టిన పాఠశాల పరిశుభ్రత చేయుటకు సిబ్బంది లేకపోయినా వెచ్చించిన బడ్జెట్ వృధా కావడమే జరిగిందని 2015 సంవత్సరం నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశుభ్రత పాఠశాల పరిశుభ్రత చెట్ల పెంపకం పాఠశాల ఆవరణమంతా పరిశుభ్రత క్లాస్ రూమ్ లో శుభ్రత మూత్రశాలల పరిశుభ్రత అనేక రకాల పనులు చేయుటకు 2015 సంవత్సరంలో నుండి 2020 వరకు అతి తక్కువ వేతనంతో ఐదు సంవత్సరాలు కాలం పాఠశాలలో పనిచేయడం జరిగిందన్నారు.కరోనా కష్టకాలంలో లాక్ డౌన్ పేరుతో గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో పని చేసే స్కావెంజర్లను తొలగించి గ్రామపంచాయతీలకు అప్పగించడం వలన వారు పాఠశాలలో పరిశుభ్రత చేయుటకు గ్రామ పంచాయతీ సిబ్బంది చేయలేక పనులు కుంటుపడి పోయాయని గత ఐదు సంవత్సరాల కాలం పాటు పాఠశాలను నమ్ముకొని అది తక్కువ వేతనంతో పనిచేసిన స్కావెంజర్లను ఐదు సంవత్సరాల కాలం పాటు వారి శ్రమను నమ్ముకొని బతుకుతున్న గత ప్రభుత్వం తొలగించడం వలన దానిమీద ఆధారపడిన కుటుంబాలు బజారున పడి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని అవేదన వ్యక్తం చేశారు.భవిష్యత్తులో పాఠశాల పున ప్రారంభం జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా తిరిగి వారిని తీసుకోవాలని వారికి తగిన కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

గత ఎన్నికల్లో ఇప్పుడున్న ప్రభుత్వం పాఠశాలల్లో పరిశుద్ధ కార్మికులను నియమిస్తామని హామీ ఇవ్వడం వలన కొంత ఊరట ఇచ్చిందని దానిని తక్షణమే అమలు చేసి పాఠశాలల ప్రారంభం ముందే వారిని నియమకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

# అక్రమ బెల్ట్ షాపుల పై చర్యలేవి

### -చోద్యం చూస్తున్న అధికారులు అంటూ ప్రజల ఆవేదన

### -పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు

### -పల్లెల్లో బార్లను తలపిస్తున్న బెల్ట్ షాపులు

### -ఏరులై పారుతున్న మద్యం

### -రాత్రింబవళ్ళు మత్తులో జోగుతున్న యువకులు

### -నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు

### -నిద్రమత్తులో సంబంధిత అధికారులు




**తొలి అక్షరం/మరిపెడ,జూన్1:**వైన్స్ షాపుల యాజమాన్యాలు సిండికేట్ గా ఏర్పాటయ్యి విచ్చలవిడిగా బెల్ట్ షాపుల దందా కొనసాగిస్తున్న పరిస్థితి మరిపెడ మండల కేంద్రంలో నెలకొన్నది.గతంలో ఉన్న వాటి కంటే రెట్టింపు సంఖ్యలో బెల్టుషాపుల ఏర్పాటుతో వైన్స్ షాపుల యజమానులు జేబులు నింపుకుంటున్నారని మండల ప్రజలు వాపోతున్నారు.మండల కేంద్రంలోని వైన్ షాపుల టెండర్ దారులు సిండికేట్ గా ఏర్పాటయ్యి బెల్టుషాపుల దందాను కొనసాగిస్తూ మద్యం ప్రియుల జేబులను గుళ్ళ చేస్తున్నారని,వైన్ షాపులు మండల కేంద్రంలో ప్రభుత్వ అనుమతి పొందినవి అయిదు వైన్సులు ఉండగా,మండల కేంద్రనికి దూరంగా ఉండే గ్రామాల్లోని మద్యం ప్రియులకు బెల్టుషాపులే గతవుతున్నాయనీ దీనితో వారు బెల్టుషాపులను ఆశ్రయించడం వలన బ్రాండ్ ను బట్టి రూ.20 నుండి రూ.30,ఫుల్ బాటిల్ కు రూ.50 నుండి రూ.100 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.అధిక రేటుపై ప్రశ్నించిన ప్రజలపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని,ఇదిలా ఉండగా బెల్ట్ షాపులవారికి వైన్ షాప్ యాజమానులు క్వార్టర్ కు రూ.10, ఫుల్ బాటిల్ కు రూ.40 వరకు అధికంగా వసూలు చేస్తున్నారని,ధరలను ప్రశ్నించిన మద్యం ప్రియులపై ఆగ్రహం చూపిస్తూ ధరలు అదేవిధంగా అమ్ముతామని అంటున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు.

**పేరుకే కిరాణం అమ్మేది మద్యం:**

మండలంలోని పలు గ్రామాలలో ఎక్కువ మంది పేరుకు కిరాణా దుకాణాలుగా నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారనీ,సొంత ఇళ్లల్లో పెద్ద పెద్ద ఫ్రిజ్జులు పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారని,బెల్ట్ శాపులవారికి వైన్ షాపుల యజమానులు ఆటోల ద్వారా మధ్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారని అన్నారు.వైన్ షాపు నిర్వాహకులు బెల్ట్ శాపులవారికీ గ్రామాలకు నిత్యం ఆటోల్లో పంపించి అమ్మిస్తున్నారని అంటున్నారు.మద్యం మత్తులో ఇండ్ల మధ్యలో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు నానా రభస చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు:**

విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చులు పెడుతున్నాయని మండలంలోనీ ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు పుట్ట గొడుగులవలె వెలుస్తున్నాయనీ దీంతో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలను వీదిన పడేస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మహిళలు.గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో యువత పెడదారి పడుతు జీవితాలను మధ్యంతరంగా చాలిస్తున్నారని,ఈ విషయాన్ని సంబంధిత ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్టు వదిలేయడంపై ప్రజల్లో అధికారులపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రజలు.ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.

**బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్న ఎక్సైజ్ అధికారులు:**

ఎక్సైజ్ అధికారులు వైన్స్ షాపుల వైపు అసలు కన్నెత్తి చూడడం లేదనీ,నెల నెల వారికి మామూళ్లు వైన్స్ షాపుల నుండి అందుతున్నాయని,దీనితో వారు ఇటువైపే రావడం లేదని మండల ప్రజలు అంటున్నారు.ఎక్సైజ్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకొకపోవడం వలన వైన్స్ షాపు యజమానులు ఇష్టారీతిన బెల్టు షాపులకు మద్యాన్ని సరఫరా చేస్తున్నారని,స్వయంగా ఎక్సైజ్ అధికారులే ఈ వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్నారని ప్రజలు అంటున్నారు.

**బెల్టు షాపులతో గ్రామాల్లో నేరాలు:**

గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వహణతో 18 సంవత్సరాలు నిండని యువకులు మద్యానికి బానిసై వారి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు.కూలి పనులు చేసుకునే వారు వారికి పనిచేస్తే వచ్చే డబ్బులను బెల్టు షాపుల్లో మద్యానికే వేచ్చించడంతో వారి కుటుంబంలో గొడవలు వస్తున్నాయంటున్నారు. బెల్టుషాపులతో దొంగతనాలు,నేరాలు పెరుగిపోతున్నాయంటున్నారు.ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు ఈ సిండికేట్ దందాకు చెక్ పెట్టి వైన్స్ షాపులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# మల్లంపేట గ్రామంలో హరిహర క్షేత్ర ద్వితీయ వార్షికోత్సవం

**తొలి అక్షరం/పాపన్నపేట,జూన్1:**పాపన్నపేట మండల కేంద్రమైన మల్లంపేట గ్రామం లో హరిహర క్షేత్రం ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ యూత్ సభ్యులు సహకారంతో ఆలయ అర్చకులు ముడుపతి ప్రభులింగం,శివప్రసాద్ శాస్త్రి, యోగేశ్వర స్వామి,వికాస్ స్వామి,విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం 6గంటల నుండి మహాగణపతి పూజ,గౌరీ పూజ,స్వస్తి పుణ్యవచనం,నవగ్రహ రాధన,సకల దేవత మంట పారాధన,మూల విరాట్ మూర్తులకు పంచామృతాభిషేకం,అలంకరణ శ్రీ హనుమాన్ చందన అలంకరణ శ్రీ లక్ష్మి గణపతి సుదర్శన హోమం పూర్ణాహుతి నైవేద్యం మంగళహారతి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఎంతో కన్నుల పండుగగా జరిగింది.ఇందులో స్వామి వ్రతాలు ఎంతో కన్నుల పండుగగా జరిగింది.ఇందులో భాగంగా రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు విచ్చేసి భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనం ఇవ్వడం జరిగింది.అనంతరం త్వరలో మల్లంపేట గ్రామం హరిహర క్షేత్రంలో లోక కళ్యాణరథం ఒక పెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని అందరి సహకారంతో నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చందన,ప్రశాంత్ రెడ్డి దంపతులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎడిటోరియల్

### ఆర్‌బిఐ వితరణ!

%చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2023-24కు గాను భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్‌బిఐ) కేంద్ర ప్రభుత్వానికి రూ.2.11 లక్షల కోట్ల డివిడెండ్‌ను చెల్లించడానికి నిర్ణయించడం ఆశ్చర్యకరం. 2022-23లో ఇచ్చిన రూ.87,416 కోట్లు డివిడెండ్ అధికమనుకున్నదాంతో పోల్చితే ఇది ఏకంగా 140 శాతం అదనం. బ్యాలెన్స్ పెరిగిన కారణంగా డివిడెండ్ మొత్తాన్ని పెంచినట్లు ఆర్‌బిఐ తన రిపోర్ట్‌లో పేర్కొంది. 2023-24లో బ్యాలెన్స్ 11.08 శాతం పెరిగిందని గురువారం తన వార్షిక నివేదికలో ఆర్‌బిఐ వెల్లడించింది. 2023 మార్చి నాటికి కేంద్ర బ్యాంకు వద్ద రూ.63.45 లక్షల కోట్ల బ్యాలెన్స్ ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో విదేశీ పెట్టుబడులు 13.90 శాతం, బంగారం (డిపాజిట్లు, తాకట్టు రూపంలో) 18.26 శాతం, రుణాలు, అడ్వాన్సులు 30.05 శాతం చొప్పున పెరిగాయి. దీనివల్ల బ్యాలెన్స్ షీట్‌లో ఆస్తుల విలువ అమాంతం పెరిగిందని ఆర్‌బిఐ వెల్లడించింది. అదే విధంగా కరెన్సీ నోట్ల జారీ 3.88 శాతం, డిపాజిట్లు 27 శాతం, ఇతర అప్పులు 92.57 శాతం పెరిగాయని తెలిపింది. గతంలో ఎప్పుడూ లేనంత ఎక్కువగా కేంద్రానికి డివిడెండ్ చెల్లించడానికి ఆర్‌బిఐ ఇవన్నీ కారణాలుగా చూపినట్లు కనిపిస్తోంది.

భారత ఆర్థిక వ్యవస్థ కానీ స్థూల జాతీయోత్పత్తి గానీ పెరిగిందేమీ లేదు సరికదా అంతకంతకూ దిగజారుతోంది. నిజానికి అంతర్జాతీయ క్రెడిట్ రేటింగ్ సంస్థలన్నీ భారత్ రేటింగ్ తగ్గిస్తూ వస్తున్నాయి. అందుకు వారందరూ చూపిన కారణం ద్రవ్యలోటు, విదేశీ వాణిజ్య లోటు భారీగా ఉండడమే! ఇతర మార్గాల ద్వారా ద్రవ్యలోటు తగ్గించడం సాధ్యం కాని పరిస్థితిలో ఆర్‌బిఐని ప్రభావితంచేసి కేంద్ర ప్రభుత్వం డివిడెండ్‌ను విపరీతంగా పెంచేలా చేసిందన్నది అసలు విషయం. ఆ సొమ్ముతో ద్రవ్యలోటు పూడుస్తారు. కేంద్ర ప్రభుత్వ ఖజానా ఇబ్బందుల్లో పడితే ఒక ఆర్థిక వనరుగా డివిడెండ్ ను వాడుకోవాలని గతంలో ప్రయత్నించినా అది సాధ్యం కాలేదు. కానీ నరేంద్ర మోడీ రెండవసారి అధికారానికి వచ్చాక రాజ్యాంగపరమైన సంస్థలన్నిటినీ అస్మదీయులతో నింపివేశాక ఇలాంటివి సాధ్యమవుతున్నాయి. 2017-18 లో భారీ డివిడెండ్ కోసం ఒత్తిడి చేసినా ఆనాటి ఆర్‌బిఐ గవర్నర్, డిప్యూటీ గవర్నర్ తిరస్కరించి కేవలం 50 వేల కోట్లు మాత్రమే ఇచ్చిన విషయం ఆ తరువాత వెల్లడైంది. ఇలాంటివి ఈ సందర్భంగా గుర్తు చేసుకోవడం అవసరం.

ఇంత భారీగా బ్యాలెన్స్ పెరిగిందని చెబుతున్న ఆర్‌బిఐ బ్యాంకింగ్ రంగంలో ఆర్థిక మోసాలు ఎక్కువ అవుతున్నాయని తేల్చింది. ముఖ్యంగా సైబర్ మోసాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. 2023-24 ఆర్థిక సంవత్సరం లో 36,075 బ్యాంకింగ్ మోసాలు జరిగాయి. 2022-23లో 13,564 జరగగా గత ఆర్థిక సంవత్సరంలో మోసాలు దాదాపు 300 శాతం ఎక్కువగా నమోదయ్యాయి. 2021-22లో ప్రజలు రూ.45,358 కోట్ల సొమ్ము కోల్పోగా.. 2022-23లో రూ.26,127 కోట్లు, 2023-24లో రూ.13,930 కోట్లకు తగ్గడం కొద్దిగా ఊరట అనిపించవచ్చు కానీ పెరుగుతున్న మోసాల సంఖ్య మాత్రం అందరినీ నివ్వెరపరుస్తోంది. 'గడిచిన మూడేళ్లలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల్లో ఎక్కువ మోసాలు జరిగాయి. డిజిటల్ పేమెంట్స్ విభాగంలో అధిక సంఖ్యలో మోసాలు జరిగితే, రుణ విభాగంలో అధిక మొత్తంలో మోసగాళ్లు నగదు కాజేశారు. 2021-22లో 3,596 కార్డ్, ఆన్‌లైన్ మోసాలు జరిగితే, 2023-24లో ఆ సంఖ్య 29,082కు పెరిగింది' అని ఆర్‌బిఐ విశ్లేషించింది. విపరీత లాభాలు దండుకుంటున్న ప్రైవేటు బ్యాంకుల్లోనే మోసాలు ఎక్కువగా జరగడం గమనార్హం.ప్రపంచాన్ని కుదిపేసిన 2008 నాటి ఆర్థిక సంక్షోభంలో భారత్ అంత తీవ్రంగా ప్రభావితం కాకపోవడానికి మన ఆర్థిక వ్యవస్థ మూలాలు పటిష్టంగా ఉండడమేనని ఆర్థికవేత్తలు తేల్చి చెప్పారు. ప్రభుత్వ రంగంలోని మన బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ తదితర సంస్థలు, వివిధ నియంత్రణా వ్యవస్థల గొప్పదనమది. కానీ మోడీ గద్దెనెక్కాక వాటి స్వతంత్రతను దెబ్బతీస్తూ క్రమంగా బలహీనపర్చారు. పెద్ద నోట్ల రద్దు సందర్భంగా ఆర్‌బిఐని ఎంత నిమిత్తమాత్రురాల్ని చేశారో ఆర్‌టిఐ పత్రాల ద్వారా దేశం తెలుసుకోవలసివచ్చింది.

## కార్పొరేట్ రాజకీయ పర్యవసానాలు



ఖీుఎవఎశీశీనిఐుఋఖఅశ్రీఔప్త్ఘ్రాూజూజూశువశ్రీవస్త్రీఖుఎ

%కొత్త లోకసభకూ నాలుగు రాష్ట్రాల శాసనసభలకూ ఎన్నికలు ముగిసి ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. మరో మూడు రోజులలో వచ్చే తుది ఫలితాల తర్వాత ఎ.పి తో సహా ఎక్కడ ఏం జరుగుతుందనే ఉత్కంఠ ప్రతివారిలో నెలకొన్న సందర్భం. సూచనాత్మకమైన ఎగ్జిట్‌లతో మొదలుపెట్టి నాల్గవ తేదీన పూర్తి ఫలితాలతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది గనక ఇక అందరి దృష్టి అటే వుండబోతుంది. ఎగ్జిట్‌లపై రకరకాల భాష్యాలు కూడా వెలువడుతున్నాయి. కొందరు దూరంగానే వున్నారు. ప్రధాని మోడీ కన్యాకుమారిలో ధ్యాన ముద్రలో వుండి చివరి దశ ఓటర్లపై ముద్ర వేసేందుకు ప్రయత్నించారు. అసలు ఈ ఎన్నికల తీరుతెన్నులు, కొత్త ధోరణుల గురించి తేరిపార చూస్తే చాలా ఆసక్తికరమైన, ఆశ్చర్యకరమైన ఆ పైన ఆందోళన కలిగించే అంశాలు గోచరిస్తాయి. ఏమైనా ఇక ఫలితాల తర్వాత కొత్త పాలకులు, కూటముల ఆవిర్భావ వేళ వాటిలో కొన్ని సూటిగా చెప్పుకుందాం.

ప్రజాస్వామ్యానికి ప్రాణమైన ఎన్నికల ప్రక్రియను రాజకీయ రహిత క్రీడగా మార్కెట్ వ్యవహారంగా మార్చడం అతి పెద్ద మార్పు. నిజానికి పరిభాష కూడా మారిపోయింది. ప్రజలను ఓటర్ల డేటాగా చూడటం. బిగ్ డేటా వుంటే రకరకాల పద్ధతుల్లో బుర్రలు నింపేయొచ్చని భావించడం ఇందులో మొదటిది. బిగ్ డేటా, డేటా ఎనలిస్టులు, మార్కెటింగ్ సర్వే సైన్యంతో బయలుదేరడమే. వీలైతే సొంత టీములు, లేదంటే ఉమ్మడిగా, అదీ కాదంటే నాయకులకు పార్టీలకు అనుబంధంగా వుండి డీల్ కుదుర్చుకోవడం. ఈ క్రమంలో వారి సమస్యలు మనోభావాలు కూడా ఓట్ల ఆకర్షణ కోణంలోనే. ఏది వారిని ప్రభావితం చేస్తుందంటే కాస్త చర్చించి ఏదో పేరుతో ఏదో రూపంలో అది చేయడం. అది కుల మత ఛాందసమా అసభ్యత అసహనం పెంచేదా వంటి కొలబద్దలేమీ వుండక్కర్లేదు. ఉద్వేగాలు పెంచడానికి పనికి వచ్చేదైతే మరీ మంచిది. అలాంటి వ్యక్తిగత అంశాలను అనుకూలంగానూ ప్రతికూలంగానూ వెతికి తెచ్చి మరీ రచ్చ చేయడం. టీవీ రేటింగులలాగే ఈ పనుల వల్ల కలిగిన లాభనష్టాలను బేరీజు వేసి మరో చోట అదే రకమైన ప్రయోగం. అంతే. దీర్ఘకాల ప్రజా ప్రయోజనం ప్రజాస్వామిక విలువల వంటి సంకోచాలే వుండక్కర్లేదు. కావాలంటే మరో పక్షాన్ని లేదా ప్రత్యర్థిని అప్రతిష్ట పాలు చేసేందుకు ఏం చేసినా ఫర్వాలేదు. పైగా ఫలానా వారు ఫలానా పార్టీలోనే వుడాలనీ లేదు. గిట్టుబాటయ్యే బేరం వస్తే పార్టీలో చీలిక తేవచ్చు. ఇప్పుడు తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ విచారణలో ఒక కోణం ఏమిటంటే బిఆర్ఎస్ రోహిత్ రెడ్డిని బిజెపి నేతలు కదిలించడం, మరికొందరిని కలుపుకోవాలని చూడటం, దాన్ని కెసిఆర్ వాడుకున్నారనే ఆరోపణ ఒకటైతే అసలా అనైతికత విషయమేంటి? వచ్చిన రాజకీయ దళారులలో వ్యాపారులు, పూజారులు కూడా వుండటమేమిటి? ఆర్థిక వనరులు పుష్కలంగా వున్న వారు ఎప్పుడు ఏ పార్టీ మారినా స్వాగతమే. తాజాగా ఆంధ్ర ప్రదేశ్‌లోనే చూస్తే ఒక కూటమిగా ఏర్పడిన పార్టీలలో కూడా అటూ ఇటూ దూకి పోటీ చేసినవారు కనిపిస్తారు. అందుకోసం అత్యధిక సంపదలు కలిగిన అభ్యర్థుల వేట. అవకాశాలతో అన్వేషణ. టికెట్ ఇచ్చే పార్టీకి రూ. వంద కోట్లో యాభై కోట్లో ముందే నిధి. తాము పోటీ చేసే పార్లమెంటు సీటు పరిధిలో అసెంబ్లీ స్థానాలకు పెట్టుబడి. వీలైతే ముందే అక్కడ శిబిరాలు ఏర్పాటు చేయించుకుని హంగామా చేయడం. టికెట్ కోసం ప్రయత్నం చేయడానికి ముందే నియోజక వర్గంలో ఓటర్ల కులాల పొందికపై ప్రత్యేక పరిశీలన. నిజం చెప్పాలంటే ప్రశాంత కిశోర్‌తో సహా ఈ వ్యూహకర్తలు ఎక్కువ సార్లు చెప్పేది కులం లెక్కలేనని పాలక పార్టీల నేతలు ఒప్పుకుంటున్నారు. ఒకే వ్యూహకర్త ఒకోసారి ఒక వైపున పని చేయడం వెంటనే మరోవైపు దూకడం ఆశ్చర్యం కలిగించే వాస్తవం. మోడీకి, రాహుల్ గాంధీకి ఒకే ప్రశాంత కిశోర్ పనిచేస్తాడు. జగన్‌కు పని చేసి మళ్లీ చంద్రబాబుతో మంతనాలు జరుపుతాడు. ఆయన పని చేసిన ఐ ప్యాక్ సంస్థ వారే రెండు వైపులా వుంటారు. ఈ మధ్యలో చాలా విన్యాసాలు చేస్తాడు. కానీ బడా మీడియా ఆయనకే అగ్ర తాంబూలం ఇచ్చి అభిప్రాయాలు ఆణిముత్యాలన్నట్టు ప్రచారం ఇస్తుంది. ఎందుకంటే ఆ పార్టీలకూ కార్పొరేట్ మీడియాకు పనిచేయించుకునే పార్టీలకూ కూడా రాజకీయ సైద్ధాంతిక పట్టింపులేమీ వుండవు. ఇవన్నీ డీల్స్ మాత్రమే.

ఒక డ్రైవరో కండక్టరో ఎక్కిన వాళ్లను ప్యాసింజర్లుగా మాత్రమే లెక్కపెడతారు. ఒక హెూటల్ యజమాని ఎన్ని టిఫన్లు, ఎన్ని మీల్సు లెక్క కడతాడు. అలాగే ఎన్నికలు, ఓట్లు, ఓటర్లు, వారిపై ఖర్చు అంతా మార్కెట్ భాషలో చూడటమే. ఈ పని రాజకీయ విధానాలతో సేవలతో కాకుండా చిట్కాలతో ఎత్తులతో పూర్తి చేయాలి. ఓటరు ప్రొఫైల్ ఏమిటి? కులం, మతం, లింగం, నేపథ్యం తెలుసుకుంటే ఏ విధంగా పడగొట్టొచ్చు. ఓట్ల కొనుగోలు దీనికి అదనం. దానికి కూడా మెథడాలజీ. పోల్ మేనేజిమెంట్ అంటే మనేజ్‌మెంటు అని సరదాగా అనేదందుకే. ఇవన్నీ గతంలో కార్యకర్తలు లేదా స్థానిక దాదాలు చేస్తే ఇప్పుడు కార్పొరేట్ స్టయిల్‌లో చేసేవాళ్లు వచ్చేశారు. మీరు సోషల్ మీడియాలో లేదా మీడియాలో ఏం చూస్తున్నారు మీ స్నేహితులెవరు. అభిరుచులేమిటి తెలుసుకుని ఆ రూట్లో చేరుకోవడం. మార్కెట్ భాషలో గ్యారంటీలు ప్రకటించడం. గ్యారంటీ వారంటీ డబుల్ ధమాకా ఆఫర్ ఇలాంటి భాష ఇప్పుడు రాజకీయాల్లో సర్వసాధారణమైపోయింది. ఓటర్లే కాదు, అభ్యర్థులూ సరుకులే. మొదటిది వారి బడ్జెట్ ఎంత? స్వంతంగా భరించగలరా లేక భరించేవారి తరపున ఏజంటుగా పనిచేస్తారా? ఈ తతంగం మార్కెటింగ్ టీం కూడా సహకరించే విధంగా జరగొచ్చు. ఆ మేరకు నేతలను కలిసి ఆఫర్లు ఇచ్చి పార్టీలు మార్పించడం చేర్చుకోవడం జరగొచ్చు. అది కాస్త ముగిశాక ఇమేజ్‌పెంచడం. మేకోవర్. మోడీ చాయ్ వాలాగా బయిలుదేరి గారు వాలాగా మారి, రామ్ చే లాగా ఎదిగి ఇప్పుడు సాగర్ ఝూ లా వూగుతున్నారంటే ఇదంతా ఒక నిర్దిష్టమైన పథకం ప్రకారం జరుతున్నదే. ఆయన వేషభాషలు, సందేశాల సంకేతాలు మకాం వేసే నేపథ్యాలు ఏవీ ఊరికే నిర్ణయం కావు. మార్కెట్ ప్రొడక్టు అభ్యర్థి అయితే తనను కష్టమర్లయిన ఓటర్లకు ఆకర్షణీయంగా తయారుచేయాలి. అదే బ్రాండ్ ఇమేజి. మోడీ బ్రాండ్, చంద్రబాబు బ్రాండ్, అమరావతి బ్రాండ్. ఇలా చాలా చెప్పొచ్చు. ఇందుకోసం ప్రత్యేక అధ్యయనాలు. అభిప్రాయ సేకరణలు చాప కింద నీరులా సాగిపోయాయి. నిజానికి ఇది 1980లో ఇందిరాగాంధీ పనిచేసే ప్రభుత్వం అంటూ తిరిగివచ్చిన సమయంలోనే మొదలైంది. తర్వాత వాజ్‌పేయి హయాంలో ఫీల్‌గుడ్ ఫ్యాక్టర్, ఇండియా షైనింగ్ వంటి నినాదాలు కూడా వచ్చాయి. ప్రపంచీకరణ మీడియా విస్తరణతో పాటు ఇప్పుడు ఈ యంత్రాంగం కూడా విస్తరించిందన్నమాట.

ఎ.పి ముఖ్యమంత్రి జగన్ సభల క్యాప్షన్, బొమ్మ ప్రసంగాలలో ఎత్తుగడ అన్నీ స్క్రిప్టులే. ఈ అయిదేళ్లు ఐప్యాక్ టీము ఏదో రూపంలో ఆయనతో వుంటూనే వచ్చింది కదా? విధానాల పరమైన ప్రణాళికలు పోయి గ్యారంటీలు వాటికి మోడీ గ్యారంటీలని గొప్పలు చెప్పడం వ్యాపార భాష కదా?

ఇక ప్రచారంలో సాధనాలు సంస్థలు కూడా సిద్ధంగా వుంటాయి. ఒక మీడియా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంటే మన ప్రమోషన్ చూసి పెడుతుంది. ఎన్ని ఇంటర్వ్యూలు, ఎంత కవరేజి అన్నీ సాగిపోతాయి. మనను కవర్ చేయడంతో పాటు ప్రత్యర్థిని బద్‌నాం చేసే పని కూడా వాళ్లదే. ఇందుకు సోషల్ మీడియా ఆర్మీలు. అసలైన సమస్యలు పక్కన పెట్టి అవతలివారిని దెబ్బ తీయడం మనను పైకి లేపడం మాత్రమే టార్గెట్‌గా పనిచేయడం. తక్కువ జీతాలకే యువత దొరుకుతారు గనక వారిని పనిలో పెట్టుకుంటే బతుకుతెరువు కోసం అన్నీ చేసి పెడతారు. మన ప్రచారం మోత మోగిస్తారు. 2019లో వాట్సప్‌లో మెసేజ్‌లు పంపడం ప్రధానంగా వుంటే ఈ సారి నేరుగా యూట్యూబ్ ఛానళ్లు లేదా మన స్వంత ఛానల్ పెట్టుకుని అప్‌లోడ్ చేసుకోవడమే. ఎవరికీ బాధ్యత లేదు. ఏదైనా వివాదం వస్తే తప్ప, వివాదాలు పెంచడం కూడా ఇందులో భాగమే. అంటే రాజకీయ నిబద్ధత ఎంత మాత్రం లేని అభ్యర్థులు వ్యూహకర్తలు ప్రచార యంత్రాంగం పనిచేసి పెడతాయి. మీడియాలో కూడా నిబద్ధతతో పని చేసేవారిని వేటాడటం, ఆ సంస్థలనే కొనేయడం రివాజుగా మారిపోయింది. ప్రణరు రారు వంటి వారు కూడా స్వంత వేదికలు ఏర్పాటు చేసుకోవడం తప్ప పెద్ద తరహా సంస్థల్లో చోటు కాపాడుకోలేని పరిస్థితి. బడా కుటుంబాలు లేదా వ్యాపారాల్లో గుట్టలు పోసుకున్నవారు కాదంటే సినిమా సెలబ్రిటీలు, కార్పొరేట్ వర్గాల సేవకులు ఎన్‌ఆర్‌ఐలు మీడియాలో రాజకీయాల్లో దిగిపోవడమే. విశేషించి తెలుగు రాష్ట్రాల్లో దేశంలోనే అతి సంపన్నులైన అభ్యర్థులు రంగంలో నిలవడం దేశమంతా చర్చనీయాంశమైంది. వామపక్షాల వరవడి వుంది గనక సమస్యలపై చర్చ కొంతైనా జరిగింది గానీ లేకపోతే కేవలం మార్కెటింగ్ వ్యూహాలతోనే గడిచిపోయేది. సంఘ సంస్కరణ, స్వాతంత్రోద్యమం, కమ్యూనిస్టు ఉద్యమం వంటి బలమైన సంప్రదాయాలు గల చోట కార్పొరేట్ బాబులు కుల శక్తుల కుమ్ములాటగా ఎన్నికలు జరగడం దిగ్భ్రాంతి కలిగించే వాస్తవం. ఇవన్నీ సర్వసాధారణమైనట్టు భావించడం మరింత దారుణం. ఇరువైపుల ఆటగాళ్లు ఒకే ఆట ఆడుతూ ఆశయాలు ఉద్యమాల కోసం పాటు పడేవారిని అపహాస్యం చేయడం అలక్ష్యం చేయడం ఇక్కడ కొసమెరుపు. బ్యూరోక్రసీ కూడా ఇందుకు తగినట్టే వ్యవహరిస్తుంది. ప్రైవేట్ భాగస్వాములను కూడా సలహాదారులై సర్కార్లను నడిపిస్తున్నారు. ముప్పయ్యేళ్ల ప్రపంచీకరణ పర్యవసానమైన కార్పొరేట్ గవర్నెన్స్ ప్రతిఫలనమే ఇది. పైగా కార్పొరేట్ మార్కెటింగ్ రాజకీయం మితవాద, మతవాద రాజకీయాలను తప్ప ప్రగతిశీలతను సహించదు. ఎందుకంటే ఉద్యమ చైతన్యం దోపిడీని ప్రశ్నిస్తుంది గనక ఆ శక్తులను లేకుండా చేసే కుట్ర సాగిపోతుంటుంది. ఎందుకంటే ప్రపంచీకరణ మౌలికంగా ప్రజాస్వామిక విలువలకు వ్యతిరేకమైంది. అందుకే తక్షణ రాజకీయ పోరాటంతో పాటు దీర్ఘకాలంలో ప్రజాస్వామిక పునాదులు కాపాడుకోవడానికి గట్టి కృషి అవసరం. పూర్తి ఫలితాల తర్వాత ఇందుకు సంబంధించిన మరింత నిర్దిష్టత రావచ్చు.

## ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ పర్సా

కామ్రేడ్ పర్సా సత్యనారాయణను నేను మొదటిసారిగా 1975లో కలిశాను. పెడనలో జరిగిన మేడే ర్యాలీలో ప్రసంగించిన తర్వాత మా ఇంటికి భోజనానికి వచ్చారాయన. నేను ఒక రాజకీయ పార్టీ నాయకుడిని కలవడం అదే మొదటిసారి. ఎమర్జెన్సీ సమయంలో ఆయన అండర్‌గ్రౌండ్‌లో వున్నప్పుడు రెండవసారి కలిశాను. మచిలీపట్నంలో మా ఇంటి దగ్గర ఎనిమిది-తొమ్మిది మంది పార్టీ సభ్యులకు ఐదు రోజుల పాటు ఏర్పాటు చేసిన రాజకీయ తరగతులలో భాగంగా ఆయన రాజకీయ భౌగోళిక శాస్త్రం బోధించడానికి వచ్చారు. నేను పార్టీ తరగతులకు హాజరు కావడం అదే మొదటిసారి. ఈ రెండు సందర్భాలలోనూ, ఆయన కనబరిచిన ఆప్యాయత, సరళంగా క్లాసు బోధించిన విధానం నన్ను ఎంతగానో ప్రభావితం చేశాయి. ఆ తర్వాత నాకు ఆయన మార్గదర్శకత్వంలో పని చేసే అవకాశం లభించింది. నేను సిఐటియు రాష్ట్ర కేంద్రంలో చేరడానికి ముందే%ౖ%ఎ.పి రాష్ట్ర శ్రామిక మహిళల సమన్వయ కమిటీ (సిఐటియు), ఎ.పి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్‌లో ఆయన గైడెన్స్‌లో పనిచేశాను.'కామ్రేడ్ పర్సా' అని ఆప్యాయంగా పిలుచుకునే ఆయన నిజమైన కమ్యూనిస్టు. పార్టీ తనకు ఏ బాధ్యత అప్పగించినా స్వీకరించడానికి సిద్ధంగా వుండేవారు. అంతేగాక ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించేవారు. నిజాం పాలనా కాలంలో సింగరేణి బొగ్గు గనులలో ఆయిల్, రేషన్ జారీ చేసే గుమస్తాగా పని చేసేటప్పుడే కార్మికులను సంఘటిత పరుస్తూ తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. సింగరేణి కోల్ ఎంప్లాయీస్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూడా. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలోనూ పాల్గొన్నారు. ఆయన తన రాజకీయ జీవితంలో అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. సింగరేణి యాజమాన్యం కక్ష సాధింపు చర్యలు, ప్రభుత్వం కనిపిస్తే కాల్చివేత ఆదేశాలు, అరెస్టులు, జైలు శిక్ష, పోలీసుల చిత్రహింసలు వంటివెన్నో ఎదుర్కొన్నారు. అయినప్పటికీ కార్మిక, శ్రామిక ప్రజల ప్రయోజనాల కోసమే పనిచేశారు తప్ప ఆయన ఎన్నడూ ఆ ఒత్తిళ్లకు తలొగ్గలేదు. పాల్వంచ ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు పార్టీ నిర్ణయం మేరకు%ౖ%రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఆందోళనకు మద్దతుగా రాజీనామా చేశారు. సిపిఎం ఎ.పి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా కూడా పనిచేశారు.కామ్రేడ్ పర్సా సిఐటియు ఎ.పి అధ్యక్షుడిగా, ఆ తరువాత గౌరవాధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం పనిచేశారు. సిఐటియు జాతీయ ఉపాధ్యక్షుడిగానూ ఉన్నారు. సిఐటియు మాసపత్రిక 'కార్మికలోకం' సంపాదకుడిగా చాలా సంవత్సరాల పాటు పనిచేశారు. పత్రిక చందాలు పెంచమని, వ్యాసాలు రాయమని, పత్రిక చందా బకాయిలు చెల్లించమని గుర్తు చేస్తూ సిఐటియు కార్యకర్తలకు తన అందమైన దస్తూరీతో రాసిన పోస్ట్ కార్డ్‌లు ఎప్పుడూ గుర్తొస్తూనే వుంటాయి. శ్రామిక మహిళల రాష్ట్ర సమన్వయ కమిటీ (సిఐటియు)కి ఆయన ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. ప్రారంభ దశలో రాష్ట్ర అంగన్‌వాడీ యూనియన్‌కు కూడా ఆయన మార్గనిర్దేశం చేశారు. కార్యకర్తలకు సమస్యలు ఎదురైనప్పుడు సహాయం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా వుండేవారు. వారికి వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎదురయ్యే అనేక సమస్యలకు తనదైన చిరునవ్వుతో పరిష్కారం చూపేవారు. ముఖ్యంగా ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో పని చేసే మహిళా కార్యకర్తలను ప్రోత్సహించేవారు. వారు అభివృద్ధి చెందేలా ముందుకు నడిపేవారు. తన తరానికి చెందిన అనేక మంది కమ్యూనిస్టుల మాదిరిగానే ఆయన చాలా నిరాడంబరంగా వుండేవారు. అంత పెద్ద నాయకుడితో మాట్లాడుతున్నామనేదే తెలిసేది కాదు. నమ్మిన సిద్ధాంతం పట్ల, పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం, అచంచల విశ్వాసం, జీవితాంతం కనబరిచిన క్రమశిక్షణ%ౖ%తను పడ్డ అన్ని రకాల కష్టాలను, ఇబ్బందులను ఎదుర్కొనేలా చేశాయి. కామ్రేడ్ పర్సా శత జయంతి సందర్భంగా ఆయనలోని ఈ లక్షణాలను మనం అనుసరించేందుకు ప్రయత్నించాలి.బొగ్గు కార్మికులను, ఇతర వర్గాల కార్మికులను సంఘటిత పరుస్తున్నప్పుడు%ౖ%స్వాతంత్ర్యానికి ముందు నిజాం లేదా బ్రిటిష్ వలసవాదులపై, స్వాతంత్ర్యం వచ్చాక భారత పాలక వర్గాలపై పోరాడుతున్నప్పుడు%ౖ% కామ్రేడ్ పర్సా ఒక్కటే కోరుకున్నారు. అన్ని రకాల దోపిడీల నుండి సమాజాన్ని విముక్తం చేయాలని, సోషలిస్టు సమాజాన్ని సాధించాలని కలలు కన్నారు. ఈ స్వప్నాన్ని సాకారం చేసుకోవడానికిగాను శ్రామిక వర్గాన్ని ఏకం చేయడానికి, వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయడానికి తన జీవితాన్నే అంకితం చేశారు.నేడు, మన దేశంలోని కార్మికవర్గం, సామాన్య ప్రజలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. నయా ఉదారవాద విధానాల కారణంగా ఒక వైపు తమ జీవనోపాధి, పని పరిస్థితులపై క్రూరమైన దాడులకు గురవుతున్నారు. మరోవైపు మత, విచ్ఛిన్న శక్తులు, ముఖ్యంగా ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలోని శక్తులు ప్రభావం చూపుతున్నాయి. మతం, కులం, భాష, ప్రాంతం వంటి అంశాల ప్రాతిపదికన ఐక్య పోరాటాలను బలహీనపరుస్తూ బడా పెట్టుబడిదారీ వర్గానికి ప్రయోజనం చేకూరుస్తున్నాయి. పదేళ్ల పదవీ కాలంలో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలను దూకుడుగా అనుసరిస్తూ, ఆర్‌ఎస్‌ఎస్ హిందుత్వ ఎజెండా అయిన మత విభజనను ప్రోత్సహిస్తోంది.ఇది ఒక్క మన దేశానికి మాత్రమే పరిమితం కాలేదు. పెట్టుబడిదారీ విధానం యొక్క వ్యవస్థాగత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న అన్ని పెట్టుబడిదారీ దేశాలలోని పాలక వర్గాలు, ప్రపంచవ్యాప్తంగా తమ ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వాలు ఇటువంటి దాడులకు పాల్పడుతున్నాయి. ప్రజలను విభజించడానికి, వారి మధ్య ఐక్యతకు భంగం కలిగించేందుకు, వారి అసమ్మతిని వ్యతిరేకతను అణిచివేసేందుకు మితవాద శక్తులను ప్రోత్సహిస్తున్నాయి.పెట్టుబడిదారీ సంక్షోభాన్ని పరిష్కరించడానికిగాను 1970లలో చేపట్టిన నయా ఉదారవాదం విఫలమైంది. నేడు అంతర్జాతీయ ఫైనాన్స్ కాపిటల్ పెత్తనం చెలాయిస్తున్నది. ప్రస్తుతం ఉన్న చట్రంలో ఈ సంక్షోభం నుండి బయటపడేందుకు పెట్టుబడిదారీ విధానం ఇంత వరకు ఒక పరిష్కారాన్ని కనుగొనలేకపోయింది.తమ లాభాలను పెంచుకోవడానికి, సంపదను కూడబెట్టుకోవడానికి ప్రజా వనరులను కొల్లగొట్టడం, కార్మికుల స్థితిగతులపై మరిన్ని దాడులకు పాల్పడడం, కార్మిక సంఘాలను బలహీనపరచడం, దోచుకోవడం తప్ప ఏమీ లేదు. దీన్ని సులభతరం చేయడానికి వారు మితవాద శక్తులను, నియంతత్వ ప్రభుత్వాలను ప్రోత్సహిస్తున్నారు.మన దేశంలో మోడీ హయాంలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రభావం కార్మికుల మీద తీవ్రంగా పడింది. అది కార్మికులలోకి లోతుగా చొచ్చుకుపోయింది. ఆర్‌ఎస్‌ఎస్, దాని అనుబంధ సంస్థలు చిమ్ముతున్న కాషాయ గరళానికి అన్ని రంగాల కార్మికులు బాధితులవుతున్నారు. ఇతర మతాలలో కూడా ఛాందసవాద శక్తులు పెరుగుతున్నాయి. వర్గపరమైన గుర్తింపునకు బదులుగా మత, కుల పరమైన గుర్తింపు పెరుగుతోంది. ఐక్య పోరాటాలపై దీని ప్రభావం పడుతోంది. వర్గ ఐక్యతను పెంపొందించడానికి, వర్గ పోరాటాలను ముమ్మరం చేయడానికి తీవ్ర సవాళ్లు ఎదురవుతున్నాయి.నేడు గుత్తాధిపతులు, బడా పెట్టుబడిదారులు, వారిని రక్షించే ప్రభుత్వం తమ పధాన శత్రువులని శ్రామిక వర్గంలోని అనేక సెక్షన్లు గుర్తించడంలేదు. గత మూడు దశాబ్దాలుగా నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా స్థిరమైన ఐక్య పోరాటాలు సాగుతున్నప్పటికీ కార్మికులు నేటికీ నయా ఉదారవాదాన్ని, పెట్టుబడిదారీ వ్యవస్థను తమ ప్రధాన శత్రువుగా గుర్తించడంలేదు. దోపిడీని అంతం చేయాల్సిన ఆవశ్యకతను, దోపిడీ రహిత సమాజాన్ని స్థాపించడంలో తమ పాత్రను కార్మికులకు తెలియచేయాల్సి ఉంది.

### కోట్లాది మంది కస్టమర్లకు

# ఆ బ్యాంకు గుడ్‌న్యూస్..



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2 కోట్ల కంటే తక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)పై వడ్డీ రేట్లను సవరించింది. యూనియన్ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం, కొత్త వడ్డీ రేట్లు జూన్ 1, 2024 నుండి అమలులోకి వచ్చాయి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 7 నుండి 45 రోజుల మధ్య కాలపరిమితి కలిగిన ఎఫ్‌డిలపై సాధారణ ప్రజలకు 3.5 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. ఇప్పుడు 46 రోజుల నుండి 90 రోజుల మధ్య పై 4.50 శాతం వడ్డీ రేటు అందుబాటులో..యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2 కోట్ల కంటే తక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)పై వడ్డీ రేట్లను సవరించింది. యూనియన్ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం, కొత్త వడ్డీ రేట్లు జూన్ 1, 2024 నుండి అమలులోకి వచ్చాయి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 7 నుండి 45 రోజుల మధ్య కాలపరిమితి కలిగిన ఎఫ్‌డిలపై సాధారణ ప్రజలకు 3.5 శాతం వడ్డీ రేటును అందిస్తోంది. ఇప్పుడు 46 రోజుల నుండి 90 రోజుల మధ్య %ఖీణ%పై 4.50 శాతం వడ్డీ రేటు అందుబాటులో ఉంది. ఇది 91 రోజుల నుండి 180 రోజుల మధ్య మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలపైలపై 4.80 శాతం వడ్డీని అందిస్తోంది. 181 రోజుల నుండి 1 సంవత్సరం కంటే తక్కువ ఎఫ్‌డీకి 6.25 శాతం వడ్డీ లభిస్తుంది.సీనియర్ సిటిజన్లు సాధారణ రేట్లు కాకుండా 0.50% అదనపు వడ్డీని పొందుతున్నారు. సీనియర్ సిటిజన్లకు 399 రోజులకు గరిష్టంగా 7.75 శాతం వడ్డీ రేటును అందిస్తారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2 కోట్ల కంటే తక్కువ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)పై వడ్డీ రేట్లను సవరించింది. యూనియన్ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం, కొత్త వడ్డీ రేట్లు జూన్ 1, 2024 నుండి అమలులోకి వచ్చాయి. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 7 నుండి 45 రోజుల మధ్య కాలపరిమితి కలిగిన ఎఫ్‌డిలపై సాధారణ ప్రజలకు 3.5 శాతం వడ్డీ రేటును అందిసోూపర్ సీనియర్ సిటిజన్లకు బ్యాంక్ 0.75 శాతం ఎక్కువ వడ్డీని అందిస్తోంది. 399 రోజుల ఎఫ్‌డీపై గరిష్ట వడ్డీ రేటు 8 శాతం.

7 నుంచి 14 రోజులకు సాధారణ ప్రజలకు 3.50 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 4 శాతం15 నుంచి 30 రోజులు %-% సాధారణ ప్రజలకు 3.50 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 4 శాతం31 నుంచి 45 రోజులకు సాధారణ ప్రజలకు 3.50 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 4 శాతం46 నుంచి 90 రోజులకు సాధారణ ప్రజలకు 4.50 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 5 శాతం91 రోజుల నుంచి 120 రోజులకు సాధారణ ప్రజలకు 4.80 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 5.30 శాతం.121 రోజుల నుంచి 180 రోజులకు సాధారణ ప్రజలకు 4.90 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 5.40 శాతం.181 రోజుల నుంచి 1 సంవత్సరం వరకు సాధారణ ప్రజలకు 6.25 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 6.75 శాతం.1 సంవత్సరం నుంచి 398 రోజులకు సాధారణ ప్రజలకు 6.75 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 7.25 శాతం.399 రోజులకు సాధారణ ప్రజలకు 7.00 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 7.50 శాతం.400 రోజుల నుంచి 2 సంవత్సరాలకు సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 7.75 శాతం.2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల వరకు సాధారణ ప్రజలకు 6.50 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 7 శాతం.

3 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల వరకు సాధారణ ప్రజలకు 6.50 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 7 శాతం.5 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల వరకు సాధారణ ప్రజలకు 6.50 శాతం, సీనియర్ సీటిజన్స్‌కు 7 శాతం.

# వ్యాపారం

## వామ్మో.. స్టాక్ మార్కెట్‌లో క్లెయిమ్ చేయని సొమ్ము ఎన్ని కోట్లుందో తెలుసా?



ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపీఎఫ్) వివరాల ప్రకారం.. క్లెయిమ్ చేయని పెట్టుబడులు 2023 మార్చి నాటికి షేర్లలోనే రూ. 25 వేల కోట్లు ఉన్నాయి. అలాగే మ్యూచువల్ ఫండ్స్ లో రూ.35 వేల కోట్లు, ఎల్ఐసీ దగ్గర రూ.21,500 కోట్లు, పీఎఫ్ లో రూ.48 వేల కోట్లు, బ్యాంకులలో రూ.62 వేల కోట్లు ఉన్నట్టు నివేదికలు చెబుతున్నాయి.%భవిష్యత్తు అవసరాల కోసం ప్రతి ఒక్కరూ వివిధ మార్గాలలో పెట్టుబడులు పెడతారు. బ్యాంకులలో డిపాజిట్లు చేస్తారు. పాలసీలు తీసుకుంటారు. ఇలా ఆర్థిక మార్కెట్ లో వివిధ పద్ధతులలో తమ డబ్బును ఇన్వెస్ట్ చేస్తారు. కొందరు వీటిని సక్రమంగా నిర్వహించి చివరిలో రాబడి పొందుతారు. మరికొందరు మధ్యలోనే వదిలేస్తారు. ఇలా మధ్యలో వదిలేసిన పెట్టుబడులు, బ్యాంకు ఖాతాలు, షేర్లతో పాటు చిరునామా, నామినీ వివరాలు సక్రమంగా లేకపోవడం వల్ల చాలా డబ్బు నిద్రాణ స్థితి (క్లయిమ్ చేయనిది)లో ఉండిపోతోంది.

ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఈపీఎఫ్) వివరాల ప్రకారం.. క్లెయిమ్ చేయని పెట్టుబడులు 2023 మార్చి నాటికి షేర్లలోనే రూ. 25 వేల కోట్లు ఉన్నాయి. అలాగే మ్యూచువల్ ఫండ్స్ లో రూ.35 వేల కోట్లు, ఎల్ఐసీ దగ్గర రూ.21,500 కోట్లు, పీఎఫ్ లో రూ.48 వేల కోట్లు, బ్యాంకులలో రూ.62 వేల కోట్లు ఉన్నట్టు నివేదికలు చెబుతున్నాయి.అవగాహన లేకపోవడం.. ఫైనాన్షియల్ మార్కెట్ లోకి చాలా మంది పెట్టుబడిదారులు వస్తున్నారు. కానీ నిబంధనలపై వారికి పూర్తిస్థాయిలో అవగాహన ఉండడం లేదు. కంపెనీలు, కస్టోడియన్లకు తమ లేటెస్ట్ కాంటాక్ట్ వివరాలను తెలపడం లేదు.చిరునామా మార్పు.. బదిలీలు, కమ్యూనికేషన్ చిరునామాలలో మార్పులు కాంటాక్ట్ కోల్పోవడానికి కారణమవుతున్నాయి. వీటి వల్ల డివిడెండ్ నోటీసులు, ఖాతా స్టేట్‌మెంట్లు వారికి చేరడం లేదు.


పనిచేయని ఖాతాలు.. పెట్టుబడులకు లింక్ చేయబడిన డోర్మాంట్ బ్యాంక్ ఖాతాలు, ఇన్‌యాక్టివ్ డీమ్యాట్ ఖాతాల వల్ల కొన్ని పెట్టుబడులు క్లెయిమ్ చేసుకోవడం కుదరడం లేదు.

పెట్టుబడిదారుల మరణం.. కొందరు పెట్టుబడిదారులకు సరైన వారసత్వ ప్రణాళిక ఉండడం లేదు. తమ పెట్టుబడి విషయాన్ని నామినీలకు తెలియజేయడం లేదు. ఇలాంటి సందర్భాల్లో పెట్టుబడిదారుడు మరణిస్తే, ఆయా పెట్టుబడులు క్లెయిమ్ చేయడం కుదరడం లేదు.ఫిజికల్ షేర్ సర్టిఫికెట్లు.. షేర్ మార్కెట్ లో లావాదేవీలకు డీమ్యాట్ ఖాతా కీలకం. చాలామంది ఇన్వెస్టర్లు తమ పాత ఫిజికల్ షేర్ సర్టిఫికెట్లను కలిగి ఉంటున్నారు. ఈ పద్ధతి క్లెయిమ్ చేయని డివిడెండ్లకు దారి తీస్తుంది.

క్లెయిమ్ చేయని పెట్టుబడులు వల్ల ఇన్వెస్టర్లకు నష్టం కలిగిస్తాయి. అలాగే ఆర్థిక వ్యవస్థకు ఇబ్బందిగా మారతాయి. నిద్రాణమైన ఖాతాలు వాటిని నిర్వహించే కంపెనీలకు వనరులను దెబ్బతీస్తాయి. తద్వారా మార్కెట్ సామర్థ్యం కూడా దెబ్బతింటుంది.

మ్యూచువల్ ఫండ్స్.. క్లయిమ్ చేయని సొమ్ము 2023 మార్చి నాటికి మ్యూచువల్ ఫండ్స్ లో రూ.35 వేల కోట్లు ఉంది. కొందరు ఇన్వెస్టర్లు చిన్న పెట్టుబడులను మర్చిపోవడం, సిప్ పెట్టుబడులను ఖాతా మూసివేయకుండా ఆపేయ్యడం, నామినీ వివరాలు లేకపోవడం దీనికి కారణం.బీమారంగం.. బీమా రంగం కూడా క్లయిమ్ చేయని పెట్టుబడుల సవాల్ ను ఎదుర్కొంటుంది. పాలసీదారులు తమ చిరునామాలను అప్‌డేట్ చేయకపోవడం, మెచ్యూరిటీ ప్రయోజనాలపై అవగాహన లేకపోవడం, పాలసీ డాక్యుమెంట్లను పోగొట్టుకోవడం తదితర కారణాలతో ఈ సమస్య ఏర్పడుతోంది. ఎల్ఐసీ వద్ద రూ. 21,500 కోట్లు, ప్రైవేట్ బీమా సంస్థల వద్ద కూడా భారీగా క్లయిమ్ చేయని మొత్తం ఉందని సమాచారం.

# నేటి నుంచి టీ20 ప్రపంచకప్ టోర్నీ




ధనాధన్‌కు ధమాకాకు రంగం సిద్ధమైంది. మండు వేసవిలో ఐపీఎల్‌ను ఆస్వాదించిన అభిమానులకు ఇప్పుడు టీ20 ప్రపంచకప్ రూపంలో మరో మెగాటోర్నీకి రానే వచ్చేసింది. అమెరికా, వెస్టిండీస్ వేదికలుగా ఫోర్లు, సిక్సర్లతో అలరించేందుకు క్రికెటర్లు కదనోత్సాహంతో ఉన్నారు. గతానికి భిన్నంగా 20 జట్లతో కలయికతో దాదాపు నెల రోజుల పాటు జరుగబోతున్న మెగాటోర్నీ పలు కొత్త రికార్డులకు వేదిక కాబోతున్నది. బేస్‌బాల్, బాస్కెట్‌బాల్‌ను అమితంగా ప్రేమించే అగ్రరాజ్యం అమెరికా గడ్డపై క్రికెట్‌కు ఆదరణ కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఐదేసి జట్లు నాలుగు గ్రూపులుగా బరిలోకి దిగుతున్న టోర్నీలో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, పాకిస్థాన్ టైటిల్ ఫేవరేట్లుగా సై అంటున్నాయి. తమదైన రోజున ఎంతటి మేటి జట్టునైనా మట్టికరిపించే టీమ్‌ఇండియా తమ సుదీర్ఘ కలను సాకారం చేసుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నది. ఆతిథ్య అమెరికా, కెనడా పోరుతో మెగాటోర్నీకి ఆదివారం ఉదయం తెరలేవబోతున్నది.

న్యూయార్క్: పొట్టి ప్రపంచకప్ పోరుకు సమయం ఆసన్నమైంది. ఆదివారం ఉదయం ఆరు గంటలకు అమెరికా, కెనడా మధ్య పోరుతో టీ20 ప్రపంచకప్ టోర్నీ అధికారికంగా ప్రారంభం కాబోతున్నది. తొలిసారి మెగాటోర్నీకి ఆతిథ్యమిస్తున్న అమెరికా అందుకు తగ్గట్లు భారీ ఏర్పాట్లు చేసింది. డల్లాస్‌లోని గ్రాండ్ ప్రెయరీ స్టేడియంలో సరిహద్దు దేశాలు అమెరికా, కెనడా ముఖాముఖి తలపడనున్నాయి. మరోపోరులో పసికూన పపువా న్యుగినియా.. మాజీ చాంపియన్ వెస్టిండీస్‌ను ఎదుర్కొనుంది. ఇదిలా ఉంటే మెగాటోర్నీలో టైటిల్ ఫేవరేట్‌గా భావిస్తున్న భారత్..ఈ నెల 5న తమ తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌తో ఆడుతుంది. మొత్తంగా దాదాపు 30 రోజుల వ్యవధిలో టోర్నీలో 55 మ్యాచ్‌లు జరుగుతాయి. లీగ్ దశ మ్యాచ్‌లకు అమెరికా ఆతిథ్యమిస్తుండగా, అటు లీగ్‌తో పాటు సూపర్-8, సెమీఫైనల్స్, ఫైనల్ పోరు వెస్టిండీస్ దీవుల్లో జరుగనున్నాయి.

గతానికి భిన్నంగా క్రికెట్‌ను విశ్వవ్యాప్తం చేయాలన్న ఐసీసీ ప్రణాళికలో భాగంగా ఈసారి జట్ల ప్రాతినిధ్యాన్ని 20కి పెంచారు. 2022లో టాప్-8లో నిలిచిన జట్లు ఈ మెగాటోర్నీకి నేరుగా అర్హత సాధించాయి. దీనికి తోడు ఆతిథ్య హోదాలో అమెరికా, వెస్టిండీస్ టోర్నీలోకి వచ్చాయి. మిగతా జట్ల విషయానికొస్తే..యూరోపియన్ క్వాలిఫయర్ నుంచి ఐర్లాండ్, స్కాట్లాండ్, అమెరికా క్వాలిఫయర్ నుంచి కెనడా, ఆసియా క్వాలిఫయర్ నుంచి నేపాల్, ఒమన్, ఆఫ్రికా క్వాలిఫయర్ నుంచి నమీబియా, ఉగాండా, ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్ నుంచి పపువా న్యుగినియా బెర్తులు దక్కించుకున్నాయి.

ఈ ప్రపంచకప్‌లో మొత్తం 20 జట్లు ఐదేసి జట్లతో నాలుగు గ్రూపులుగా విడిపోతాయి. ఇందులో ఒక్కో జట్టు నాలుగు మ్యాచ్‌లు ఆడుతుంది. నాలుగు గ్రూపుల్లో టాప్-2లో నిలిచే జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. ఈ ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విడిపోయి మూడు మ్యాచ్‌లు ఆడుతాయి. టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్లో నిలుస్తాయి.

ప్రపంచకప్‌లో ఏ మ్యాచ్ టై అయినా..ఫలితం కోసం సూపర్ ఓవర్ ఆడిస్తారు. ఒకవేళ సూపర్ ఓవర్ టై అయితే ఫలితం వచ్చే వరకు మళ్లీ ఆడిస్తారు. గ్రూపు దశలో, సూపర్-8 దశలో వర్షం అంతరాయం కల్గిస్తే..ఇరు జట్లు కనీసం ఐదు ఓవర్ల పాటు మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. లేదంటే ఇరు జట్లు పాయింట్లు సమంగా పంచుకుంటాయి. లీగ్ దశతో పాటు సూపర్-8కు రిజర్వ్ డే లేవు. నాకౌట్ దశలో ఫలితం కోసం ఇరు జట్లు కనీసం 10 ఓవర్ల పాటు ఆడాల్సి ఉంటుంది. నాకౌట్ దశలో తొలి సెమీస్‌కు మాత్రం రిజర్వ్ డేను కేటాయించగా, రెండో సెమీస్‌కు, ఫైనల్‌కు ఒక రోజే విరామం ఉండటంతో రెండో సెమీస్‌కు రిజర్వ్ డే లేకుండా పోయింది. అయితే తొలి సెమీస్‌కు మ్యాచ్ ఫలితం తేలేందుకు అదనంగా 190 నిమిషాలు కేటాయించగా, రెండో సెమీస్‌కు 250 నిమిషాలు ఇచ్చారు. దీనికి తోడు ఈసారి కొత్తగా స్టాప్‌క్లాక్‌ను తీసుకొచ్చారు.

# క్రీడలు

## పంత్, పాండ్యా అదుర్స్



న్యూయార్క్: టీ20 ప్రపంచకప్‌లో భారత్‌కు అదిరిపోయే ప్రాక్టీస్ లభించింది. అమెరికాలో తొలిసారి బరిలోకి దిగిన టీమ్‌ఇండియా అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. శనివారం జరిగిన వామప్ మ్యాచ్‌లో భారత్ 60 పరుగుల తేడాతో బంగ్లాపై భారీ విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన రోహిత్‌సేన నిర్ణీత 20 ఓవర్లలో 182/5 స్కోరు చేసింది. రిషబ్ పంత్(53 రిటైర్డ్ ఔట్), హార్దిక్ పాండ్యా(40 నాటౌట్) రాణించారు.

ఓపెనర్‌గా వచ్చిన సంజూ శాంసన్(1) తొలి ఓవర్‌లోనే నిష్క్రమించాడు. ఆ తర్వాత వన్‌డౌన్‌లో వచ్చిన పంత్ వచ్చిన అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకున్నాడు.